**విలేఖరులు కావలెను**

ప(త్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా ప(త్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 82 శనివారం, జూన్ 22, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8 వెల: రూ.2




## అవంతిక, అరబిందో గురించి నోరుమెదపరేం?

### బొగ్గు గనుల వేలంపై 'ఎక్స్' వేదికగా కేటీఆర్‌కు సీఎం రేవంత్ కౌంటర్

### పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రజల బాధలు, మాటలు పట్టించుకోలేదని విమర్శ

హైదరాబాద్: గత పదేళ్లుగా కోట్లాది మంది తెలంగాణ ప్రజల మాటలను పట్టించుకోకుండా కనీసం వారి మాటలను వినడానికి కూడా ఇష్టపడని బీఆర్ఎస్ నేతలు... ఇప్పుడు వాస్తవాలను వింటారనే నమ్మకం కూడా లేదని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. అయినా వారిలో మార్పు రావాలని కోరుకుంటున్నానని అన్నారు. బొగ్గు గనుల వేలంపై కాంగ్రెస్ వైఖరిని తప్పుపడుతూ మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు రేవంత్ శుక్రవారం రాత్రి 'ఎక్స్' వేదికగా కౌంటర్ ఇచ్చా రు. 'కేటీఆర్ గారు... మన సంస్థల ప్రైవేటీకరణను, మన ప్రజల వాటాలను విక్రయించేందుకు కేంద్ర ప్రభుత్వం, గత కేసీఆర్ ప్రభుత్వం చేసిన ప్రయత్నాలను కాంగ్రెస్ నాయకులు, పార్టీ శ్రేణు లు అడుగడుగునా వ్యతిరేకించారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే కేంద్ర ప్రభుత్వం సింగరేణి గనులను తొలిసారి వేలం వేసి రెండు ప్రైవేటు కంపెనీలకు అప్పగించింది. అరబిందో, అవంతిక అనే రెండు కంపెనీలకు కట్టబెట్టింది. అందుకు సహకరించింది మీ ప్రభుత్వమే.అప్పుడు మీరు, మీ పార్టీ నేతలు వాటి గురించి ఎందుకు మాట్లాడలేదు? ఏమైనా ఒత్తిళ్లు ఉన్నాయా? మా ఉప ముఖ్యమంత్రి సింగరేణి గనులను ప్రైవేటీకరించడం, వేలం వేయడాన్ని వ్యతిరేకించారు. అవంతిక, అరబిందో కంపెనీలకు కేటాయించిన బొగ్గు బ్లాకులను రద్దు చేసి తిరిగి సింగరేణికి ఇవ్వాలని కూడా డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజలు, వారి ప్రయోజనాలు, ఆస్తులు, హక్కులను కాపాడేది కాంగ్రెస్ ఒక్కటే. తెలంగాణ భవిష్యత్తు కాంగ్రెస్‌తోనే సురక్షితం. మన బొగ్గు.. మన హక్కులను కాపాడి తీరుతాం. తెలంగాణ ప్రజల ప్రతి హక్కు కోసం పోరాడతాం. అటు సింగరేణిని, ఇటు ఓఆర్ఆర్‌ను టోకున ప్రైవేటుకు అమ్మేసిన వ్యక్తి ఇప్పుడు హక్కుల గురించి మాట్లాడటం విడ్డూరం' అని సీఎం రేవంత్ 'ఎక్స్'లో చేసిన పోస్ట్‌లో విమర్శించారు.

## 'ప్రైవేటు'తో సింగరేణి కుదేలు

**గనుల మూతతో 15 ఏళ్లలో సంస్థ మూతబడే స్థాయికి పడిపోతుంది**

**ఇప్పటికే ప్రైవేటు చేతుల్లోకి వెళ్లిన రెండు గనులను తిరిగి సింగరేణికి ఇవ్వాలి**

**సింగరేణి ప్రాంతంలోని అన్ని గనులను సంస్థకే కేటాయించేందుకు ప్రధానిని ఒప్పించండి**

**కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డిని కోరిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**




హైదరాబాద్: భూగర్భ గనులు, ఖనిజాల చట్టం (ఎంఎండీఏ)లోని సెక్షన్ 17ఏ(2) కింద సింగరేణి బొగ్గు గనుల సంస్థకు బొగ్గు గనులను రిజర్వేషన్ పద్ధతిలో కేటాయించేందుకు అవకాశం ఉందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం వేలంలో ప్రైవేటు కంపెనీలకు గనులను కేటాయించడం సింగరేణిని కుదేలు చేయడమేనని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ చట్టాన్ని 2015లో కేంద్రం సవరించడంతో సింగరేణి ప్రాంతంలోని బొగ్గు నిల్వలపై అంతకుముందున్న లీజు హక్కులు, అధికారాలను సంస్థ కోల్పోయిందన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న 67 బొగ్గు గనుల వేలం ప్రక్రియను కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి శు క్రవారం హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో ప్రారంభించగా.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భట్టి ఆయనతో మాట్లాడారు.

**ప్రధాని అపాయింట్‌మెంట్ తీసుకోండి...**

సింగరేణి ప్రాంతంలోని గనులను సంస్థకే కేటాయించేలా ప్రధాని మోదీతో మాట్లాడి ఒప్పించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో చొరవ చూపి ప్రధాని అపాయింట్‌మెంట్ తీసుకుంటే సీఎం రేవంత్‌రెడ్డి, తాను, ఇతర పార్టీల నేతలతో కలిసి అఖిలపక్షంగా ఆయన్ను కలిసి విజ్ఞప్తి చేస్తామన్నారు.



## నిధుల మళ్లింపుపై అధికారులను నిలదీసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**అసెంబ్లీ కమిటీ హాల్ లో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమీక్ష**

**15వ ఆర్థిక సంఘం నిధుల ప్రస్తావన తెచ్చిన పవన్**

**స్థానిక సంస్థలకు ఎందుకు నిధులు ఇవ్వలేదని ఆగ్రహం**

**తనకు వివరాలు అందజేయాలని అధికారులకు ఆదేశాలు**

అసెంబ్లీ కమిటీ హాల్ లో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ 15వ ఆర్థిక సంఘం నిధుల ప్రస్తావన తెచ్చారు. గత ప్రభుత్వ హయాంలో నిధుల మళ్లింపుపై అధికారులను నిలదీశారు. స్థానిక సంస్థలకు నిధులు ఎందుకు ఇవ్వలేదంటూ పవన్ కల్యాణ్ అసహనం వ్యక్తం చేశారు. సీఎఫ్ఎంఎస్ ఖాతాకు ఎన్ని నిధులు మళ్లించారో తనకు వివరాలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఆర్థిక సంఘం నిధులు, స్థానిక సంస్థల నిధులు ఎన్ని మళ్లించారో నివేదించాలని స్పష్టం చేశారు. ఇక, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రాష్ట్రవ్యాప్తంగా సీజనల్ వ్యాధుల వ్యాప్తి కట్టడికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపైనా అధికారులతో చర్చించారు. విజయవాడ, జగ్గయ్యపేట ప్రాంతాల్లో డయేరియా ప్రబలడం పట్ల పవన్ సమీక్షించారు. విజయవాడలో తాగునీటి సరఫరాలో లోపాలే డయేరియాకు దారితీసినట్లు పవన్ అభిప్రాయపడ్డారు. సీజనల్ వ్యాధుల కట్టడికి కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

## కొలువుదీరిన గౌరవాసభ

**ప్రతిజ్ఞ నెరవేర్చుకున్న టీడీపీ అధినేత.. 172 మంది ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం**



అమరావతి, జూన్ 21 : ఆంధ్రప్రదేశ్ 16వ శాసనసభ కొలువుదీరింది. దాని తొట్టతొలి సమావేశాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. కొత్త ఎమ్మెల్యేలతో ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్యచౌదరి ప్రమాణం చేయించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి సహా మొత్తం 172 మంది శాసనసభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. వీరిలో కాబోయే స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కూడా ఉన్నారు. జనసేన, బీజేపీ, వైసీపీలకు చెందిన అందరూ ప్రమాణం చేశారు. టీడీపీకి చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలు జీవీ ఆంజనేయులు, పితాని సత్యనారాయణ, వమాడి వెంకటేశ్వరరావు మాత్రం వ్యక్తిగత కారణాలతో మొదటిరోజు సభకు హాజరుకాలేదు. వారు శనివారం ప్రమాణం చేస్తారు. కాగా ప్రభుత్వం నిర్ణయించుకున్న ముహూర్తం ప్రకారం ఉదయం 9.26 గంటలకు సభ ప్రారంభమైంది. పవన్, లోకేశ్ సభలోకి వస్తుండగా.. కూటమి ఎమ్మెల్యేలంతా కరతాళ ధ్వనులతో స్వాగతం పలికారు. మొదటిసారి ఎమ్మెల్యేగా ఎన్నికై సభలోకి అడుగుపెట్టిన లోకేశ్, సభలోకి మొట్టమొదటిసారి వచ్చిన పవన్ ఒకింత ఉద్వేగానికి గురయ్యారు. సీఎంగానే సభలోకి అడుగుపెడతానని శపథం చేసిన చంద్రబాబు దానిని నెరవేర్చుకున్నారు. ముఖ్యమంత్రి హోదాలోనే సభలోకి వచ్చారు. కరతాళ ధ్వనులతో కూటమి ఎమ్మెల్యేలంతా ఆయన్ను ఘనంగా స్వాగతించారు. 'ప్రజాస్వామ్యం గెలిచింది', 'గౌరవ సభలోకి స్వాగతం', 'బాస్ ఈజ్ బ్యాక్' అంటూ నినాదాలు చేశారు. బాబు సభలోకి రాగానే పవన్‌ను ఆత్మీయంగా ఆలింగనం చేసుకోవడంతో సభ మరోసారి చప్పట్లతో మార్మోగింది. జాతీయ గీతాలాపనతో ప్రొటెం స్పీకర్ సభను ప్రారంభించారు. 9.51 గంటలకు మొదట చంద్రబాబు ఎమ్మెల్యేగా ప్రమాణం చేశారు. రిజిస్టర్‌లో సంతకం చేసిన తర్వాత అన్ని పార్టీలతో పాటు వైసీపీ సభ్యులకు కూడా నమస్కారం చేశారు. ఆ తర్వాత ఉపముఖ్యమంత్రి పవన్ ప్రమాణం చేశారు. మంత్రులు ప్రమాణం చేసిన తర్వాత ఆలస్యంగా సభలోకి వచ్చిన జగన్.. తమ ఎమ్మెల్యేల పక్కన కూర్చున్నారు. కూటమి ఎమ్మెల్యేల్లో బీజేపీకి చెందిన విష్ణుకుమార్‌రాజు ఒక్కరే ఆయన వద్దకు వెళ్లి పలుకరించారు. మహిళా సభ్యుల తర్వాత జగన్ ప్రమాణం చేశారు. అనంతరం బయటకు వెళ్లిపోయారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కూడా ప్రమాణం చేసిన తర్వాత వెళ్లిపోయారు. మిగతా వైసీపీ ఎమ్మెల్యేలు సభలోనే ఉన్నారు. అతిథి గజపతిరాజు, పల్లె సింధూరారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సంగా రోషన్‌కుమార్, బొజ్జల సుధీర్‌రెడ్డి, బీఎన్ విజయ్‌కుమార్ ఇంగ్లీషులో ప్రమాణం చేయగా మిగిలిన వారంతా తెలుగులోనే చేశారు. సభ్యులంతా దైవసాక్షిగా ప్రమాణం చేశారు. రోడ్లు-భవనాల మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి దైవ సాక్షి, పవిత్ర హృదయంతో ప్రమాణం చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం లోకేశ్ తన తండ్రి చంద్రబాబుకు పాదాభివందనం చేశారు.

## సింగరేణి గొంతు కోస్తున్నా వారికి బాధ, రందిలేవు

**డిప్యూటీ సీఎం భట్టి, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిపై కేటీఆర్ ధ్వజం**

హైదరాబాద్: తెలంగాణ నేలపై కేంద్రం సింగరేణి గొంతు కోస్తున్నా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు బాధ, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి రంది లేకపోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు మండిపడ్డారు. వారిద్దరికీ తెలంగాణ ప్రజలపై ప్రేమ, సింగరేణి కార్మికులపై అభిమానం లేదని విమర్శించారు. సింగరేణి బొగ్గు బ్లాక్‌ల వేలంపై కాంగ్రెస్, బీజేపీ అనుసరిస్తున్న వైఖరిని ప్రముఖ సామాజిక మాధ్యమం 'ఎక్స్'వేదికగా కేటీఆర్ మండిపడ్డారు. వేలాది మంది కార్మికుల పొట్టగొట్టి వందేళ్ల సింగరేణి భవిష్యత్తును చీకట్లోకి నెట్టి కిషన్‌రెడ్డి, భట్టి ఫొటోలకు పోజులివ్వడం బీజేపీ, కాంగ్రెస్ కుట్రలకు నిదర్శనమని దుయ్యబట్టారు. సిరుల గనికి మరణ శాసనం రాస్తూ వేలాది మంది కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వేలం అంశం నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఇంటికి సీఎం వెళ్లి ఫిరాయింపులు ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ సహజ సంపదను చెరబట్టి కాంగ్రెస్, బీజేపీ ఆడుతున్న వికృత క్రీడను చరిత్ర క్షమించదని కేటీఆర్ వ్యాఖ్య.

**రేవంత్ మౌనం వెనుక ప్రశ్నలు...**

గతంలో సింగరేణి గనుల వేలాన్ని వ్యతిరేకించిన సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తుతం మౌనం వహించడం కాంగ్రెస్ అవకాశవాదానికి అద్దం పడుతోందని కేటీఆర్ విమర్శించారు. ఈ విషయంలో వైఖరి మార్చుకోవడం వెనుక ఒత్తిళ్లను రేవంత్ రాష్ట్ర ప్రజలకు వివరించాలన్నారు. నీతిలేని బీజేపీ నిర్ణయాల్లో కాంగ్రెస్ కూడా భాగమైందని కేటీఆర్ దుయ్యబట్టారు.





## ప్రొపెసర్ జయశంకర్ సార్ నీ స్మరించుకున్నా బిఆర్ ఎస్ నాయకులు

జన సముద్రం న్యూస్ సైదా పూర్ జూన్ 21:తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తన జీవితాన్ని అర్పించిన సిద్ధాంతాకర్త ప్రొపెసర్ జయశంకర్ సార్ వర్ధంతి శుక్రవారం సందర్బంగా అయన త్యాగల ను స్పూర్తిని స్మరించుకొని, తెలంగాణ రాష్ట్ర కోసం సాగిన చివరి దశ పోరాటం ఉద్యమ రథ సారధిగా తాను ముందు నడుపుతూ అయన అందించిన సహకార జీవితంలో మార్వలేనివి అని బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ చల్లూరి రాజు అన్నారు..ఈ కార్యక్రమంలో రుద్రారపు రవి తేజ రైతు సమాన్వయ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు



## విశ్వ కర్మ మనుమయ సంఘం ఆధ్వర్యంలో లో తెలంగాణ సిద్ధాంతకర్త అయిన ప్రొఫెసర్ జయశంకర్ గారి వర్ధంతి

జన సముద్రం న్యూస్ హుజూరాబాద్ జూన్ 21:తెలంగాణ సిద్ధాంతకర్త అయిన ప్రొఫెసర్ జయశంకర్ గారి వర్ధంతి హుజురాబాద్ విశ్వకర్మ మనుమయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు చల్లూరి రఘు చారి మాట్లాడుతూ న్యూ ఈటెల రాజేందర్ గారి కాంప్లెక్స్ దగ్గర కరెంట్ ఆఫీస్ ముందు చౌరస్తా ను ప్రొఫెసర్ జయశంకర్ చౌరస్తా గా మార్చాలని కోరారు.అలాగే విశ్వ కర్మ లను బీసీ బి నుండి బీసీ ఏ లకు మార్చాలని మరియు 50 సంవత్సరాలు దాటిన విశ్వ కర్మలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు..ఈ కార్యక్రమంలో విశ్వకర్మ మనుమాయ సంఘ సభ్యులు నాయకులు అలాగే ప్రజా సంఘ నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు..



## ప్రపంచ యోగ దినోత్సవము

జన సముద్రం న్యూస్ హుజూరాబాద్ జూన్ 21 ప్రపంచ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణ శాఖ అధ్యక్షులు గంగిశెట్టి రాజు అధ్వర్యంలో హుజూరాబాద్ పట్టణంలో 49 వ బూత్ నందు పట్టణ జనరల్ సెక్రెటరీలు వడ్నాల విజయ్, తూర్పాటి రాజు మరియు ప్రజాప్రతినిధులు పైళ్ల వెంకటరెడ్డి, నల్ల సుమన్, తిప్పబత్తిని రాజు కొలిపాక శ్రీనివాస్ మరియు గంగిశెట్టి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.





## తుమ్మనపల్లి లో అంగరంగ వైభవంగా చిరుతల రామాయణం.

జన సముద్రం న్యూస్ హుజూరాబాద్ జూన్ 21:తుమ్మనపల్లి గ్రామంలో అంగరంగా వైభవంగా ప్రారంభమైన “చిరుతల రామాయాణ పట్టాభిషేకం” జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన హుజురాబాద్ పట్టణ సిఐ బొల్లం రమేష్ గారు మరియు ప్రముఖ న్యాయవాది TJS రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర జన సమితి ముక్కెర రాజు గారు మరియు గ్రామ యంపిటిసి యాళ్ళ రాజేశ్వరరెడ్డి గ్రామ మాజీ సర్పంచ్ గూడూరి ప్రతాప్ రెడ్డి ఉప సర్పంచ్ బేతి రాజిరెడ్డి యాళ్ళ యతిశ్వరెడ్డి హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ మిడిదొడ్డి రాజు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నడం జరిగింది..ఈ కార్యక్రమంలో చిరుతల రామాయాణ పాత్ర దారులు అందరూ పాల్గొని పట్టాభిషేక మహెూత్సవాన్ని విజయవంతంగా ప్రారంభించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నడం జరిగిందిలి

## కమ్యూనిస్టు కార్యకర్తలకు నిలువెత్తు నిదర్శనం వేముల మహేందర్:సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.21,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి:-వేముల మహేందర్ మూడవ వర్ధంతి సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది.ముందుగా వేముల మహేందర్ చిత్రపటానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ పూలమాలలు వేసి,నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ వేముల మహేందర్ నిరంతరం ప్రజల కోసం పోరాటం చేస్తూ ప్రజా ఉద్యమాలు పాల్గొంటూ,నమ్మిన కార్యకర్తగా సిద్ధాంతం కోసం పాటుపడిన వ్యక్తిగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులుగా,సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా పనిచేశారు,కుల వివక్షతకు వ్యతిరేకంగా అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తిగా,ఆయన జీవితకాలం పేద ప్రజల కోసం కమ్యూనిస్టు పార్టీ కోసం,జిల్లాలో అనేక గ్రామాల్లో కూలి పోరాటాలు చేస్తూ,దళితుల తరపున పోరాటం చేసిన వ్యక్తిగా,ఇల్లు,ఇళ్లస్థలాల కోసం పోరాటం చేసినారు,ఆయన లేని చోటు సిపిఎం పార్టీకి తీవ్రమైన లోటుగా,ఆయన ఆశయాల సాధన కోసం ముందుకు వెళుతూ ఆయన చూపిన మార్గంలోనే ప్రయాణిస్తూ, ప్రజా ఉద్యమాలకు రూపొందిస్తామని జూలై నెలలో గ్రామ గ్రామన ప్రజా సమస్యలను తెలుసుకుని,గ్రామాల్లో స్థానిక సమస్యలపై పోరుయాత్ర చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ




సభ్యులు కొండమడుగు నరసింహ,బట్టుపల్లి అనురాధ,జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నరసింహ,మాయ కృష్ణ, జిల్లా నాయకులు ర్యకల శ్రీశైలం,ఈర్లపల్లి ముత్యాలు,లావుడియా రాజు,పల్లెర్ల అంజయ్య,ఎల్లయ్య, వల్లపుదాస్ రాంబాబు,చంద్రయ్య, రావిరెడ్డి ప్రతాప్ రెడ్డి,జన మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ పోలీసులు లంచం డిమాండ్ ఇవ్వకపోతే బూతు పురాణం.

### బాధితుడు లంచం ఇవ్వకపోతే బైక్ కూడా సీజ్ వివరణ అడిగినందుకు.

జనసముద్రం న్యూస్ జూన్ 21 మహబూబాద్ జిల్లా బయ్యారం మండలం గంధం పల్లి గ్రామ నివాసి సుమన్ సారా అమ్ముతున్నారని ఆటో తీసుకువెళ్లి సీజ్ చేశారు ఎందుకు తీసుకు వెళ్లారని వివరణ అడిగితే తీసుకుపోయిన బైక్ కూడా సీజ్ చేశారు పోలీసులు ప్రజల పన్నుల ద్వారా జీతాలు తీసుకుంటూ మళ్ళీ పై నుంచి పేదవారిని నలిపి నలిపి తినేస్తున్నారు.బయ్యారం మండలం ఏజెన్సీ ప్రాంతం, ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు 2 నుంచి 4 లీటర్ల వరకు సారా పెట్టుకోని తాగే అనుమతి చట్టమే ఇచ్చింది. అయిన ఈ చట్టాన్ని అతిక్రమించి ఎక్సైజ్ పోలీసులు ఓవర్ యాక్షన్ చేసి ఓ నిరుపేద కూలీ అయిన అజ్మీరా సుమన్(45) %ా/శీ% లాలు, గంధంపల్లి, బయ్యారం మండలం. అనే అతను వ్యక్తిగత అవసరాలకు ఒక లీటర్ సారా తీసుకుంటుంటే ఎక్సైజ్ పోలీసులు తీవ్రవాదిని కనుక వలపని పట్టినట్లు పట్టి మానుకోట పట్టుకోని వెళ్ళి కేసు నమోదు చేయడం జరిగింది, లోపల సుమన్ నీ పంపించి బయట సుమన్ తమ్ముడితో బేరసారాలకు దిగారు ఇద్దరు పోలీసులు, లేదు అంత డబ్బు అనేసరికి గుద్ధ బలుపు ఎక్కువైందని బూతులు తిట్టారు.ఒక గిరిజనుడిని పట్టుకోని పోలీసులు లంచం అడగడమే కాకుండా బూతులు తిట్టడం చట్టరీత్య నేరం ఒక లిటర్ సారా పట్టుకోవడానికి మానుకోట నుంచి బయ్యారం గంధం పల్లి వెళ్ళి పోలీసులు జీప్ వేసుకొని అందులో నలుగురు పోలీసులు ఒక డ్రైవర్ తో వెళ్ళడం జరిగింది, ఒక లీటరు సారా కోసం ఇంత పెద్ద ప్లానా?బాధితుడి బైక్ ను కూడా సీజ్ చేయడం జరిగింది. బైక్ లో సారా దొరకకపోయినా కూడా బైక్ ను సీజ్ చేయడం దుర్మార్గం, బాధితుడి దగ్గర ఒక లీటరు దొరికితే ఆఫీస్ కి తీసుకెళ్ళి పక్కన మరో రెండు బాటిళ్లు పెట్టీ ఫోటోలు తీస్తుంటే బాధితుడి ఫ్యామిలీ గట్టిగా తిరగబడేసరికి ఒక బాటిల్ పెట్టీ ఫోటో తీశారని బాధిత కుటుంబ సభ్యుడు చెప్పడం జరిగింది.లంచాలు డిమాండ్ చేస్తునట్టు వీడియోలో స్పష్టంగా ఉంది, బాధిత కుటుంబ సభ్యుల వాయిస్ కూడా మీరు వినొచ్చుఇటువంటి పోలీసులపై వెంటనే పై అధికారులు యాక్షన్ తీసుకోవాలని వాపోతున్నాడు.





## పర్మిషన్ లేకుండా నడుపుతున్న స్కూల్ లపై కఠిన చర్యలు తీసుకోవాలి:బీసీ సంఘం

### -శ్రీ చైతన్య స్కూలును సీజ్ చేసిన విద్యాధికారులు



యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.21,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి:-జిల్లాలో విచ్చలవిడిగా పర్మిషన్ లేకుండా స్కూలు నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటలాడుతున్న విద్యాసంస్థలను సీజ్ చేయాలన్నారు.బీసీ సంఘం నాయకులు భువనగిరి టౌన్ లో ఉన్న శ్రీ చైతన్య స్కూల్ కు పర్మిషన్ లేకుండా క్లాసులు నిర్వహిస్తున్నారు.డీఈవో నారాయణరెడ్డికి బీసీ సంఘం విషయం తెలియజేస్తే ఎంఈఓ నాగేశ్వర్ రెడ్డిని పంపి శ్రీ చైతన్య స్కూల్ కు సీల్ విధించడం జరిగింది బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ మాట్లాడుతూ జిల్లాలో ప్రవేట్ విద్యాసంస్థలు విద్యార్థుల రక్తం తాగుతున్నారు.బుక్ ఫీజ్ అని బడి ఫీజు అని బస్సు ఫీజు అని ట్యూషన్ ఫీజ్ అని డొనేషన్ ఫీజ్ అని ప్రైవేట్ విద్యాసంస్థలు దోచుకుంటు న్నారు.స్కూల్లో ఎలాంటివి అమ్మొద్దని గైడ్లైన్స్ ఉన్న అవి పెడచెవిన పెట్టి సొమ్ము చేసుకుంటున్నారు.పేదల సొమ్మును 2005 ఫీజు నియంత్రం చట్ట అమలులో ఉన్న అవన్నీ పట్టించుకోకుండా విద్యార్థుల రక్తం తాగుతున్నారు అలాంటి ప్రైవేట్ విద్యాసంస్థలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ మంత్రి నియమించి ప్రభుత్వ స్కూల్లో మెరుగైన




వసతులు కల్పించాలని ప్రభుత్వం వెంటనే ఫీజు నియంత్రణ చట్టం అమలు తీసుకొచ్చి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.ఈ సమావేశంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు గుండెబోయిన సురేష్,బీసీ విద్యార్థి సంఘం మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు కొండే కోటేశ్వరి,బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు శంకర్ యాదవ్,ఉమ్మడి జిల్లా బీసీ యువజన సంఘం నాయకులు ఎడ్ల మహాలింగం,మహేందర్ గౌడ్,వనిత,దర్శన్ ముదిరాజ్,వెంకట్ ప్రజాపతి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థ పై కాంగ్రెస్ ప్రభుత్వంనికి చిత్తశుద్ధి లేదు.

### -అమనగల్ లో అంబేద్కర్ విగ్రహనికి వినతి పత్రం అందిస్తున్న బీజేవైఎం నాయకులు



జనసముద్రం.ప్రతినిధి పి శ్రీనివాస్. బిజెవైయం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్. పద్మ అనిల్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టి 200రోజులు(6నేలలు) గడుస్తున్న నేటికీ విద్య వ్యవస్థ పై చిత్తశుద్ధి లేదు. విద్య శాఖ మంత్రి నియమించక విద్యను పట్టించుకోని పరిస్థితి.పాఠశాలలు, కళాశాలలు, విశ్వావిద్యాలలో మౌలిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఉపాధ్యాయుల కొరత నెలకొన్నది. తక్షణమే ఫీజు రియం బర్స్మెంట్ లో మరియు నిరుద్యోగ భృతి బకాయిలను చెల్లించాలని భారతీయ జనతా యువ మోర్చా డిమాండ్ చేస్తూ 15 రోజుల్లోగా విద్యాశాఖ మంత్రిని నియమించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు,రాస్తారోకోలు,ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాము.కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కండె సాయి,పార్లమెంట్ కో కన్వీనర్ రవిరాథోడ్, బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్ ముదిరాజ్, బీజేవైఎం ఆమనగల్లు రూరల్ మం అధ్యక్షులు శ్రీనివాస్, వెల్దండ మం అధ్యక్షులు కమటం రవి, కల్వకుర్తి రూరల్ పరుశురాం, బీజేవై ఎంనా యకులు,గణేష్ ముదిరాజ్, వరికుప్పల రాఘవేందర్, మహేష్,సాయి, రాజు ,మనోజ్, సురేందర్, మధు గార్లు పాల్గొన్నారు.



## ఘనంగా తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకలు

జనసముద్రం న్యూస్, జూన్ 21 :

తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ జయశంకర్ సార్ సేవలు మరువ లేనివని పలువురు అన్నారు.జయశంకర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం కుల్కచర్ల మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం,యువజన సంఘాల ఆధ్వర్యంలో జయ శంకర్, జ్యోతిరావు పూలే విగ్రహాలకు స్థానిక నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం సభ్యులు, యువజన సంఘాల నాయకులు,యువకులుపాల్గొన్నారు.





## టమోటా ధరలు మోత మిర్చి ధరలు మరింత కారం కిలో ధర రూ:100

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 21 జూన్ కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలోగల ప్రముఖ వ్యాపార కేంద్రమైన జమ్మికుంట మున్సిపల్ పట్టణంలో కూరగాయల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని సామాన్య ప్రజలు గగ్గోలు పెడుతున్నారు.జమ్మికుంట కూరగాయల ధరలు కూర(గాయాలు)గా మారాయి.ప్రస్తుతం జమ్మికుంట పట్టణంలో కిలో టమోటా ధర రూ: 100కు చేరువగా ఉన్నాయి.కిలో మిర్చి ధర రూ: 80 గా ఉన్నాయి.మిగతా కూరగాయల ధరలు అంతంత మాత్రమే ఉన్నాయి. కూరగాయలు (టమోటా, మిర్చి) ధరలు ఆకాశాన్ని అంటడంతో ఏం కొనేటట్లుగా లేదని, ఏం తినేట ట్లుగా లేదు అని పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు బెంబేలెత్తుతూ..తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.ఇతర రాష్ట్రాల నుండి దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.దీంతో జమ్మికుంట మున్సిపల్ (టౌన్) తో పాటుగా చుట్టూ ఆవాస ప్రాంతంలోని వివిధ గ్రామాల ప్రజలు వారసంత (మంగళ వారం) రోజు మాత్రమే కూరగాయలు కొనేందుకు మొగ్గు చూపుతున్నారు.మరో 15 రోజుల పాటు ఇవే ధరలు ఉండే అవకాశం ఉన్నట్లు కూరగాయల వ్యాపార వర్గాలు చెబుతున్నారు.

# ఘనంగా జవహర్ నగర్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు





జనసముద్రం వార్తలు జూన్21 మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (ప్రతినిధి) జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని బాలాజీ నగర్ లోని బీజెపి కార్యాలయంలో ప్రముఖ యోగా గురువైన శంకరాచార్య ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ హాజరయ్యారు. కార్యక్రమంలో పలు ఆసనాలతో పాటు, సూర్య నమస్కారాలు, ప్రాణాయామం, ధ్యానం నేర్పిస్తూ వాటి ప్రయోజనాలను యోగాచార్యులు అందరికీ వివరించడం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ తో పాటు పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రజలందికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. యోగా ద్వారా శారీరిక మానసిక ఆరోగ్యం చేకూరుతుందని, వయోబేదం లేకుండా ప్రతి ఒక్కరూ యోగ నేర్చుకుని రోజూ సాధన చేయాలని కోరారు.

## ఇకపై ప్రతి ఆదివారం ఉచితంగా యోగ శిక్షణ అందిస్తా

ఈ సందర్భంగా యోగ గురువు శంకరాచారి మీడియాతో మాట్లాడుతూ నేటినుండి ప్రతి ఆదివారం ఉదయం 6 గంటల నుండి ఎనిమిది గంటల వరకు ప్రజలకు ఉచితంగా యోగశిక్షణను అందిస్తానని అంతర్జాతీయ యోగా దినోత్సవం సాక్షిగా ప్రకటించారు. తాను నేర్చుకున్న యోగ విద్యను (హఠ యోగ) వీలైనంత ఎక్కువ మందికి నేర్పి వారికి ఆరోగ్యాన్ని ప్రసాదించడమే తన లక్ష్యమని అన్నారు. ఈ యజ్ఞం నిరాటంకంగా కొనసాగడానికి కావలసిన వసతులను కల్పించాలని మేయర్ ను ప్రభుత్వాన్ని కోరారు. శరవేగంగా మారుతున్న ఈ ఆధునిక కాలంలో గాలి, నీరు, ఆహారం కలుషితమవడం, పని ఒత్తిడి జీవనశైలిలో మార్పులు, సోషల్ మీడియాకు బానిసవడం వలన ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారని తెలిపారు. ప్రతినిత్యం యోగ సాధన చేస్తూ యోగ జీవన విధానాన్ని అవలంబించడం ద్వారా పరిపూర్ణమైన ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గొడుగు వేణు, జిల్లా బిజెపి కార్యదర్శి కుర్ర పుణ్యరాజు, యువ మోర్చ రాష్ట్ర నాయకులు సంతోష్ గుప్త, స్థానిక బిజెపి మాజీ అధ్యక్షులు మహేందర్ యాదవ్, అశోక్ గౌడ్, స్థానిక దళిత మోర్చా అధ్యక్షులు వేపుల సన్నీ, మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మీ రెడ్డి, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు సంగ గణేష్, బిజెపి కార్యదర్శి శ్రావణ్ కుమార్, ఐటి-సోషల్ మీడియా కన్వీనర్ ముచ్చర్ల యాదగిరి, బిజెవైఎం నాయకులు సందీప్ ముదిరాజ్, తులసి రామ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దొంతగాని కోటేష్ గౌడ్, భాష పల్లి రమేష్ చారి, బింగి సతీష్ గౌడ్, బూడిద వెంకటేష్, తెలంగాణ ఉద్యమకారులు మారోజు రమేష్ చారి, పద్మారావు, నమస్తే తెలంగాణ రిపోర్టర్ నర్సిహ్మా, నిలా ప్రసాద్, నీలా కిషోర్, నగేష్, మహేష్, నగర నిజం పేపర్ రిపోర్టర్ పంబోజు గంగాధర్ చారి. తోపాటు వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు..

దామరచర్ల మండలం.జూన్ 21.(జనసముద్రం న్యూస్): తెలంగాణ రాష్ట్ర సాధనకు పోరుబాట చూపిన ఉద్యమ నేత ప్రొఫెసర్ జయశంకర్ అని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్ అన్నారు,ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణం రెడ్డికాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ పట్టణ అధ్యక్షులు,మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ యడవెల్లి శ్రీనివాస్ రెడ్డి మరియు బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో కలిసి జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఇట్టి కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తలకోన శ్రీధర్ రెడ్డి,పశ్య శ్రీనివాస్ రెడ్డి,పునాటి లక్ష్మీ నారాయణ,గుడిసె దుర్గా ప్రసాద్,చిట్టిపోలు వెంకటేశ్వర్లు,పందిరి వేణు,పట్టాభి,సీనియర్ నాయకులు ఖాజా మొయినుద్దీన్,పట్టణ యువజన విభాగ అద్యక్షులు ఎర్రమళ్ళ దినేష్,పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతి నిధి పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్,విద్యార్థి విభాగ రాష్ట్ర కార్యదర్శి ఎం.డి షోయబ ్,బంటు దుర్గయ్య,ఐలెని రామకృష్ణ,చందు యాదవ్,కనకయ్య,చోటు,నాగుల్ బాబా, భిక్షం, నాగయ్య, జిడిఆర్ జానీ,దోనేటి సైదులు,అరుణ్,రవి నాయక్,రవీందర్ నాయక్,అలుగుబెల్లి వెంకట్, విశ్వ బ్రాహ్మణ సంఘ మండల అద్యక్షులు శిరసనగండ్ల ఈశ్వరా చారి,సక్రమ్ నాయక్, గౌస్, జంజీరాల నాగరాజు,నేరెళ్ళ శివ,గౌతం,బాలే షహీద్,సైదులు,తండు మహేష్, ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలి

## సిపిఎం మండల కార్యదర్శి మాలోతు వినోద్ నాయక్..

దామరచర్ల మండలం.జూన్ 21.(జనసముద్రం న్యూస్):దామరచర్ల మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో మండల కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు, అనంతరం మండల సిపిఎం పార్టీ కార్యదర్శి మాలోతు వినోద్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి నేటికీ 200 రోజులు పూర్తి కావస్తున్న 2023,2024 విద్యా సంవత్సరానికి పాఠశాలలు ఓపెన్ చేసి నెల రోజులు గడుస్తున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం చాలా బాధాకరమని అన్నారు.రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల పేద ప్రజల పిల్లల భవిష్యత్తును అభివృద్ధి చేయవలసిన రాష్ట్ర ప్రభుత్వం గాలికి వదిలేసిందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక వసతులను కల్పించడంలో పాఠ్య పుస్తకాలు,దుస్తులు,నోట్ బుక్స్ ఇప్పటివరకు పూర్తిస్థాయిలో అందజేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అదేవిధంగా రాష్ట్రంలో ప్రైవేటు స్కూల్ల యాజమాన్యాలు లక్షల ఫీజులు పిల్లల తల్లిదండ్రుల నుంచి వసూలు చేస్తున్నారు.కానీ అధికారులు మాత్రం ఇవన్నీ తెలిసిన పట్టించుకోవడం లేదు అదే విధంగా ప్రైవేట్ స్కూళ్లలో కార్పొరేట్ స్కూల్లో నోట్ బుక్స్ యూనిఫామ్స్ అమ్ముతున్న అధికారులు చోద్యం చూస్తున్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వెంటనే రాష్ట్ర విద్యాశాఖ మంత్రిని నియమించి సమస్యలను వెంటనే పరిష్కారం చేసి ప్రవేటు కార్పోరేటర్ స్కూల్ లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇట్టి కార్యక్రమంలో పాపా నాయక్, దయానంద్,కోటిరెడ్డి,బాల సైదులు, శ్రీను,గోపి,వెంకటరెడ్డి,సుభాని పాల్గొన్నారు.



## టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రెస్ క్లబ్ కార్యాలయ ప్రారంభం..



/కరీంనగర్ జిల్లా// హుజురాబాద్ పట్టణం: జన సముద్రం న్యూస్ జూన్ 21:కరీంనగర్ జిల్లా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ టిడబ్ల్యూజేఎఫ్ నూతన జిల్లా ప్రెస్ క్లబ్ కార్యాలయం (తేదీ 22.06.2024) శనివారం రోజున ప్రారంభిస్తున్నామని ఈ ప్రారంభోత్సవానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, బసవ పున్నయ్య, స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మానకొండూరు ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ,అన్ని రాజకీయ పార్టీల జిల్లా అధ్యక్షులు నాయకులు హాజరుకావడానికి హుజరాబాద్ నియోజకవర్గ కార్యదర్శులు యోహాన్, రాధాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా హుజరాబాద్ నియోజకవర్గం న్యాయపోరాటం సహాయ ప్రతినిధి సంధ్యేల వెంకన్న మాట్లాడుతూ జిల్లా నూతన కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం మంచి పరిణామం అని భవిష్యత్తులో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా నూతన సమావేశాలు ఏర్పాటు చేసుకొని జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించే దిశగా ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా నూతన కార్యాలయ ప్రారంభోత్సవానికి నియోజకవర్గంలోని జర్నలిస్టులు అందరూ పాల్గొని విజయవంతం చేయనున్నారు.






## ప్రపంచ మానవ వాద దినోత్సవం లో జ్ఞాన కేంద్రం


జన సముద్రం న్యూస్ హుజూరాబాద్ జూన్ 21: మానవ వికాస వేదిక ఆధ్వర్యంలో ప్రపంచ మానవా వాద దినోత్సవం పురస్కరించుకొని జ్ఞాన కేంద్రం శుక్రవారం ప్రారంభించారు. ఇందుకు కృషి చేసిన రొంటల బుచ్చయ్య మానవ వికాస వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారిని అభినందిస్తున్నాను అని అన్నారు మానవ వికాస వేదిక కేంద్ర కమిటీ అధ్యక్షులు బి.సాంబశివరావు..శుక్రవారం హుజూరాబాద్ బస్టాండ్ వెనకాల ఈటెల రాజేందర్ కాంప్లెక్స్ నందు జ్ఞాన కేంద్రాన్ని రిబ్బను కత్తిరించి ప్రారంభించారు.స్వేచ్ఛ లోచన మాస పత్రిక సంపాదకులు హన్మంతరావు అతిథిగా పాల్గొని అభ్యుదయ సంఘాలకు ఇది నిరంతరం వేదిక కావాలన్నారు మానవ వికాస వేదిక కోశాధికారి అభినందనలు తెలిపారు.జ్ఞాన కేంద్రం మానవ వికాస వేదిక నిర్వహణలో ఈ కేంద్రం పుస్తక బాడ రంగా ,చర్చ వేదిక గా ,సమావేశ వేదిక గా,ప్రెస్మీట్ వేదిక గా ,అభ్యుదయ సాహిత్య వనరు గా నిలుస్తుంది.ఎందరో దాతలు తలా ఇంత సహాయం అందించడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.కార్య క్రమం లో సంధ్యల వెంకన్న తదితరులు పాల్గొన్నారు..



## వేలం పాటను వాయిదా వేసిన ఆలయ కమిటీ సభ్యులు..

దామరచర్ల మండలం.జూన్ 21.(జనసముద్రం న్యూస్):దామరచర్ల మండల పరిధిలోని కల్లేపల్లి గ్రామం నందు గల బంగారు మైసమ్మ దేవస్థానములో ఒక సంవత్సర కాల పరిమితికి గాను దున్నపోతులు సేకరించుకొనుటకు హక్కు అలాగే తలనీలాలు సమకూర్చుకొను హక్కు మరియు కొబ్బరి చిప్పలు సేకరించుకునే హక్కు గురించి వాడపల్లి అగస్త్యేశ్వర ఆలయ దేవస్థానం మేనేజర్ మృత్యుంజయ శాస్త్రి ఆధ్వర్యంలో బహిరంగ వేళమును నిర్వహించారు,బంగారు మైసమ్మ తల్లి దేవస్థానం ఆలయ కార్యనిర్వాహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరము కంటే పాట తక్కువగా రాగా ఇట్టి బహిరంగ వేలం పాటను ఈనెల 28వ తారీకుకి వాయిదా వేస్తున్నట్లు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ భాషా నాయక్,మాజీ సర్పంచ్ జనార్ధన్ నాయక్,నెహ్రూ నాయక్,పాచు నాయక్,లింగా నాయక్,భీమా నాయక్,ఎర్ర నాయక్,పూజారులు లింగ నాయక్,సైదా,దశ్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.





## తంగళ్ళపల్లి రవికుమార్ ఆధ్వర్యంలో తీన్మార్ మల్లన్నను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు

## -త్రిబుల్ ఆర్ రైతుల గురించి నిరంతరం కష్టపడ్డ తంగళ్ళపల్లి రవికుమార్ ను అభినందించిన తీన్మార్ మల్లన్న

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.21,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి:-ఉమ్మడి నల్గొండ,వరంగల్,ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో ఘన విజయం సాధించిన తీన్మార్ మల్లన్న ను పిసిసి డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్ ఆధ్వర్యంలో హైదరాబాదులో మల్లన్న నివాసం వద్ద కలిసి ఘనంగా శాలువాతో గజమాలతో సత్కరించి,శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ త్రిబుల్ ఆర్ రైతులను ఫోన్లో వారితో మాట్లాడినారు.అదేవిధంగా త్రిబుల్ ఆర్ రైతుల నష్టపోయిన వారందరినీ,తన నివాసానికి వస్తే సంబంధిత శాఖ మంత్రితో సహా ముఖ్యమంత్రి దగ్గరికి తీసుకెళ్లి వారి సమస్య పరిష్కారానికి సయశక్తుల కృషి చేస్తానని వారితో ఫోన్ లో మాట్లాడినారు.అదేవిధంగా త్రిబుల్ ఆర్ రైతుల గురించి,నిరంతరం కష్టపడ్డ తంగళ్ళపల్లి రవికుమార్ ను అభినందించారు.గత ప్రభుత్వం త్రిబుల్ ఆర్ రైతుపై పెట్టిన కేసుల పరిష్కారం కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మొలుగు లక్ష్మయ్య,కాంగ్రెస్ పార్టీ మైనార్టీస్ జిల్లా నాయకులు మమ్మద్ జలీల్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుమ్మడిల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## యోగా డే నిర్వహించిన బయ్యారం పోలీసులు.

## యోగా కార్యక్రమంలో పాల్గొన్న గార్ల బయ్యారం సీఐ ఎస్ఐలు.

జనసముద్రం న్యూస్ జూన్ 21 మహబూబాద్ జిల్లా బయ్యారం మండలంలో ప్రపంచ యోగ డే సందర్భంగా బయ్యారం పోలీసులు యోగా చేస్తూ యోగ డే ని నిర్వహించారు ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండాలంటే యోగా చేయాలని యోగా చేయడం వల్ల చాలా ఉపయోగాలున్నాయని మనుషులు ఏకాగ్రత కోల్పోకుండా ఉండాలంటే యోగ చేయాలని బయ్యారం పోలీసులు ఆదర్శంగా యోగా కార్యక్రమం నిర్వహించారు ప్రతి వ్యక్తి యోగ చేయడం వల్ల ఆరోగ్యం వంతులుగా ఉంటారని విద్యావంతులైన వారు విద్య లేని వారికి తెలియజేయాలని ఈ సందర్భంగా బయ్యారం సిఐ మాట్లాడుతూ యోగ చేయడం వల్ల మనిషిలో మనోధర్యం పెరుగుతుందని మంచి ఆరోగ్యవంతులుగా ఉంటారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గార్ల ఎస్సై జీనత్ బయ్యారం ఎస్సై మౌలాని పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



## ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోపరుచుకోండి

ప్రత్యేక అధికారి సక్కుబాయి..జూన్ 21 (జన సముద్రం న్యూస్ చింతపల్లి ) మండల పరిషత్ కార్యాలయంలో ప్రతి సోమవారం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ప్రజావాణి కార్యక్రమము ఉంటుందని మండల ప్రత్యేక అధికారి సక్కుబాయి గారు తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమానికి చింతపల్లి మండల ప్రజలందరూ తమ ఫిర్యాదు మరియు ఫిర్యాదుకు సంబంధించిన సరైన ధృవ పత్రాలు ప్రజావాణికి తీసుకు రాగలరు. ప్రజావాణికి మండల స్థాయి అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులు హాజరు కావాలి మండల ప్రత్యేక అధికారి తెలిపారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ విజయకుమార్ గారు ఎంపీడీవో సుజాత గారు మరియు మండల స్థాయి అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

# పెంచికల్పేట్ లో నిర్వహించిన సఖి అవగాహనా కార్యక్రమం

ఎల్కతుర్తి జూన్ 21 జన సముద్రం న్యూస్ ఎల్కతుర్తి మండలం పెంచికల్పేట్ గ్రామంలో వివో సభ్యులుసమక్షంలో సఖి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది సఖి యొక్క ముఖ్య ఉద్దేశాలు మరియు అందించిన సేవలను తెలియజేయుటకు సఖి సెంటర్ కేస్ వర్కర్ అయినటువంటి హరిత పాల్గొని సఖి సెంటర్ యొక్క ముఖ్య ఉద్దేశాలు మరియు అందించిన సేవలను వివరించడం జరిగింది ఐదు రకాల సేవలను గురించి తెలుపుతూ సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ మరియు మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది కౌన్సిలింగ్ సహాయం వైద్య సహాయం సహాయం పోలీస్ సహాయం తాత్కాలిక వసతి న్యాయ సహాయం ఐదు రకాల సేవలను గురించి తెలుపుతూ చట్టాలపై ప్రతి ఒక్క మహిళలకు అవగాహన ఉండాలని చెప్పడం జరిగింది సఖి సెంటర్ యొక్క ముఖ్య ఉద్దేశాలు తెలుపుతూ గృహ హింస లైంగిక వేధింపులు పనిచేసేచోట వేధింపులు అత్యాచారాలు ఇలాంటి రక్షణ పొందడానికి సఖి సెంటర్ పనిచేస్తుందని చెప్పడం జరిగింది సఖి సెంటర్ సిబ్బంది 24 గంటలు పని చేస్తామని సమస్య ఉన్నప్పుడు 181 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయడం ద్వారా తక్షణ సహాయం రక్షణ లభిస్తుందని అదేవిధంగ 08702452112 అనే నెంబర్ కి కాల్ చేయడం ద్వారా సహాయం బాధిత మహిళలకు సహాయం అందించ బడుతుంది అని చెప్పడం జరిగింది




## ప్రతిరోజు యోగ వలన శారీరక మానసిక ఆరోగ్యం... జెండర్ స్పెషలిస్ట్ స్వప్న

### -అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని అంగన్వాడి టీచర్లకు, పిల్లలకు అవగాహన సదస్సు



జనసముద్రం : జూన్ 21 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )పెద్దపల్లి ఐ.ఎం.ఎ హాల్ లో అంగన్వాడి టీచర్లకు, పిల్లలకు ప్రీస్కూల్ ట్రైనింగ్ లో బాగంగా శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించినట్లు జెండర్ స్పెషలిస్ట్ స్వప్న తెలిపారు.ఈ సందర్భంగా జెండర్ స్పెషలిస్ట్ స్వప్న మాట్లాడుతూ, మహిళలు ప్రతి రోజు యోగా చేయడం వలన శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటారని, యోగాతో పాటు మంచి పోషకాహారం తీసుకోవాలని, మహిళలు ఆరోగ్యంగా ఉంటే వారి కుటుంబం మొత్తం ఆరోగ్యంగా ఉంటుందని, పిల్లలు చిన్నతనం నుంచి ప్రతి రోజు యోగా చేయడం అలవాటు చేసుకోవాలని తద్వారా మంచి ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని వివరించారు.ఈ కార్య క్రమంలో సిడిపిఓ కవిత,ఏసిడిపిఓ సంపద కుమారి, అంగన్వాడి సూపర్వైజర్లు, టీచర్స్, పాల్గొన్నారు.



## మంచి నీటి సమస్యను వెంటనే పరిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

### -పొన్నం యువసేన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్.

ఎల్కతుర్తి జూన్ 21 జన సముద్రం న్యూస్ఎల్కతుర్తి మండలంలోని జిలుగుల గ్రామంలో 9వ వార్డు ప్రజలు బోరు సమస్య రెండు సంవత్సరాలు నుండి ఉందని చెప్పగానే వెంటనే స్పందించి వెంటనే ఆర్డబ్ల్యూఎస్ ఏఈకి ఫోన్ చేసి చెప్పి వెంటనే బోర్ మోటారు వేశారు. ఈ సందర్భంగా పొన్నం యువసేన మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబురెండు సంవత్సరాల నుండి మా గ్రామ సమస్యలు చెప్పిన పట్టించుకోలేదు ఇప్పటి మంత్రివర్యులు పోన్నం ప్రభాకర్ విన్న రెండు రోజుల్లోనే బోరుమోటార్ వేయించిన పేద ప్రజల మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి నా హృదయపూర్వకంగా ధన్యవాదములు తెలిపారు .అదే విధంగా గ్రామ ప్రజలు మంత్రి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొన్నం యువసేన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్ తంగళ్ళపల్లి ఐలయ్య పబ్బు సరోజన రావుల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నిర్దేశించిన రేట్లకే టెండర్లు వేయాలి

### టిజిపిఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్ దార మధు



జనసముద్రం : జూన్ 21( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో టిజిపిఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్ దార మధు మాట్లాడుతూ ప్రస్తుతం 2024 - 2025 విద్య సంవత్సరంలో గురుకులాలలో క్యాటరింగ్ కాంట్రాక్టు కూరగాయలు , మటన్ , చికెన్ గుడ్లు , పండ్లు , పాలు , ప్రోవిజన్స్ వంటి వాటికి టెండర్లు నడుస్తున్నాయి,వాటికి టెండర్ దారులు ఏళ్ళ తరబడి గవర్నమెంట్ ప్రతిపాదించిన రేట్లకు వేయకుండా ఎలాగైనా సరే టెండర్ ధక్కించుకోవాలనే దురాశ స్వార్ధంతో తక్కువ ధరకు టెండర్ లు వేసి తరువాత రేట్లు పెరిగాయి మాకు గిట్టు బాటు అవడం లేదని నాసిరకం సరుకులు పంపిణీ చేయడం లేదా సప్లయి చేయవలసిన దానికన్నా తక్కువ సరుకులు పంపిణీ చేయడం చేస్తూ పిల్లల కడుపులు కొడుతూ వారి ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారని తెలిపారు.గురుకులాల అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ఈ దళారులను కట్టడి చేసి పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం ప్రతిపాదించిన రేట్లకు టెండర్లు వేసి లాటరీ ద్వారా టెండర్ దారులను ఎంపిక చేసేలా ప్రభుత్వం చర్య తీసుకోవాలని కోరారు.పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు మౌలిక వసతులు కల్పించాలని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో టిజిపిఏ తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లాపూర్ బాలికల గురుకుల పాఠశాల కళాశాల పేరెంట్స్ కమిటి చైర్మన్ సుంచు మల్లేశం పాల్గొన్నారు.







## పెబ్బేరులో నగర్ కర్నూల్ ఎంపీ డా.మల్లు రవి విజయోత్సవ ర్యాలీ

జనసముద్రం పెబ్బేరు టౌన్ జూన్ 21కాంగ్రెస్ పార్టీ నాగర్ కర్నూల్ ఎంపీగా అఖండ విజయం సాధించి డా.మల్లు రవి మొట్ట మొదటిసారిగా వనపర్తి నియోజకవర్గం పెబ్బేరు కు వచ్చారు, అనంతరం చెనిమీల్ల కమ్మన్ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు, ప్రజలు బైక్ ర్యాలలతో, బాణ సంచలతో స్వాగతం పలికారు, వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి, మరియు డాక్టర్ పగిడాల శ్రీనివాస్, పెబ్బేరులో ఆయనకు శాలువా కప్పి వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ వారికి స్వాగతం పలికారు.



## పుస్తకాలు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు 8 వ వార్డ్ కౌన్సిలర్ పంగ రెక్క స్వామి

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.21,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి:-విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు కౌన్సిలర్ పంగ రెక్క స్వామి స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం నూతన విద్యా సంవత్సరంలో ప్రతి ఏటా విద్యార్థులకు పంపిణీ చేసే పాఠ్య పుస్తకాలను శుక్రవారం భువనగిరి పట్టణములో రాంనగర్ ప్రైమరీ పాఠశాలలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,8 వ వార్డ్ కౌన్సిలర్ పంగరెక్క స్వామి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ బడులలో చదివే విద్యార్థులకు పుస్తకాలు,యూనిఫామ్ ఉచితంగా పంపిణీ చేస్తుందని చెప్పారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉత్తమ బోధను అందించాలని సూచించారు.విద్యార్థులు ఈ విద్యా సంవత్సరం మంచి ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు చొరవ తీసు కోవాల న్నారు. సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ 21 భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి

జనసముద్రం న్యూస్ బీబీనగర్:-వైబ్రా ఆటోమేట్ లిమిటెడ్ బీబీనగర్ ఆటోమొబైల్ ఇండస్ట్రీలో 147 మంది కార్మికులకి రావలసిన బకాయిలు పన్నెండు కోట్ల తొమ్మిది లక్షల ఒక వెయ్యి నాలుగు వందల నాలుగు(12,0901404/-) రూపాయలు బకాయిలు రావాల్సి ఉన్నాయి.12 సంవత్సరాల కింద ఈ కంపెనీ మూతబడిన ఇప్పటివరకు ఒక రూపాయి కూడా కార్మికులకు చెల్లించలేదు.ఈ పరిశ్రమకు చెందిన 12 ఎకరాల 30 గుంటల భూమి లో 6 ఎకరాల 29 గుంటలు ఇతరులకు అమ్మి వేయడం జరిగింది.అయినప్పటికీ కూడా కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలు చెల్లించనందున సంస్థ పేరున మిగిలి ఉన్న 6 ఎకరాల 1 గుంటల భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని కార్మికులకు చెల్లించవలసిన బకాయిలను చెల్లించాలని శుక్రవారం రోజున బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్,ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా,వైబ్రా యూనియన్ ప్రధాన కార్యదర్శి బద్దం బిక్షపతి,ఉపాధ్యక్షులు మాటూరు బిక్షపతి,కార్యవర్గ సభ్యులు ఎస్.కృష్ణ మరియు తదితరులు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జండగేని కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది.





## కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కి ఘనస్వాగతం

జన సముద్రం న్యూస్ హుజురాబాద్ జూన్ 21 : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి మొదటిసారిగా శుక్రవారం హుజురాబాద్ పట్టణానికి బండి సంజయ్ కి బిజెపి నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున స్వాగతం పలికారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆయనకు మంగళహారతులతో మహిళ కార్యకర్తలు స్వాగతం పలకగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు ఆయనకు గజమాల వేసి, శాలువాలు కప్పడానికి బొకేలు ఇవ్వడానికి పోటీలు పడ్డారు. అందరితో ఫోటోలు దిగిన అనంతరం అంబేద్కర్ విగ్రహానికి బండి సంజయ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ నీ పలువురు ఘనంగా సత్కరించారు. టపాకాయలు కాల్చి వేడుకలు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, హుజురాబాద్ పట్టణ, అధ్యక్షుడు గంగిశెట్టి రాజు , నల్ల సుమన్ తూర్పాటి రాజు, రాముల కుమార్, రెడ్డబోయిన చిరంజీవి పాటు నియోజకవర్గంలోని పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## యోగాతో పరిపూర్ణమైన ఆరోగ్యంలి. జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జ్ ఫర్విన్ కౌసర్

తుంగతుర్తి ప్రతినిధి జూన్ 21 జన సముద్ర న్యూస్సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో స్థానిక కోర్టు ఆవరణంలో ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా దైనందిక జీవితంలో ప్రతి ఒక్కరికి యోగా అవసరమని దీనితో సంపూర్ణమైన ఆరోగ్యాన్ని పొందగలుగుతారని తుంగతుర్తి జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఫార్విన్ కౌసర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టులో యోగా దినోత్సవాన్ని ప్రశ్నించుకొని యోగ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిరోజు కొన్ని యోగాసనాలు చేసినట్లయితే శరీరం దృఢత్వంతో పాటు రోగనిరోధన శక్తి పెరుగుతుందని ప్రతి ఒక్కరు విధిగా యోగాసనాలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో..... వ్యాయామ సుభాషిని , స్థానిక అడ్వకేట్ తాళ్లపల్లి సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు



## భువనగిరి కోర్టులో అంతర్జాతీయ యోగా దినోత్సవం

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.21,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి కోర్టు ఆవరణలో హైకోర్టు ఆదేశానుసారం శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.యోగ ఆరోగ్యాన్ని పెంపొందిస్తుందని ప్రతి ఒక్కరూ జీవనశైలిలో యోగాను భాగస్వామ్యం చేసుకోవాలన్నారు.జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు స్వయంగా శీర్షాసనం వేసి అందరిని చైతన్యపరిచారు.ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు వి.మాధవి లత,నాగేశ్వరరావు,కవిత,బార్ ప్రెసిడెంట్ హరినాథ్ పాల్గొన్నారు.




## తీరనున్న ముటుకూరు ప్రజల బ్యాంక్ కష్టాలు

జనసముద్రంన్యూస్, జూన్ 21, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, దుర్గి మండలం. మండలంలోని ముటుకూరు మరియు పరిసర గ్రామాల ప్రజల యొక్క బ్యాంక్ కష్టాలు ఈనెల 24వ తేదీతో తీరునున్నాయి. ఎందుకనగా గత కొన్ని సంవత్సరాలుగా ముటుకూరు చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు నక్సలైట్ ల ప్రభావం వల్ల మండల కేంద్రమైన దుర్గి లో పెట్టడం జరిగింది. దీంతో ముటుకూరు మరియు పరిసర గ్రామాల ప్రజలు ఆటోల్లో ఎన్నో వ్యయ ప్రయాసలు పడుతూ దుర్గి లో గల బ్యాంకు కు వెళ్ళవలసి వచ్చేది. దీంతో సమయం, డబ్బులు వృధా అయ్యేవి. ఇక ఎట్టకేలకు ఈ నెల 24వ తేదీతో వారి కష్టాలు తీరునున్నాయి. ఈ నెల 24 నుండి బ్యాంకు తన కార్యకలాపాలు ముటుకూరు నుండే నడుపుతుందని బ్యాంక్ మేనేజర్ తెలియజేశారు. శుక్రవారం నుండే ఫర్నిచర్ దుర్గి నుండి ముటుకూరు కి తరలిస్తున్నారు. ఇది ముటూకూరు ప్రజలకు ఒక శుభవార్త అనే చెప్పవచ్చు .

# పోడు సాగుదారులపై అటవీ అధికారుల దౌర్జన్యం ఆపాలి

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ళ ఆశయ్య డిమాండ్

ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ జూన్ 20 మంచిర్యాల జిల్లా జన్నారం:- సిపిఎం జన్నారం మండల పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ కోండగుర్ల లింగాన్న అధ్యక్షతన సిపిఎం జన్నారం మండలం జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పైళ్ళ ఆశయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మంచిర్యాల జిల్లాలో జన్నారం, దండేపల్లి ఇతర ప్రాంతాల్లో ఆదివాసి ఇతర పేదలు పోడు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. గత ప్రభుత్వం కొంతమంది ఆదివాసీల భూమిలకు అక్కుపత్రాలు వచ్చాయి. గిరిజన గ్రామాల ఆదివాసులకు మరికొన్ని హక్కు పత్రాలు రావాల్సినటువంటి ఆదివాసీలు చాలామంది ఉన్నారు. ఇటీవల తపాలాపూర్ గ్రామానికి చెందిన అత్రం రాజుపై అన్యాయంగా అక్రమ కేసులో ఇరికించి అరెస్టు చేసి జైల్లో బంధించారు. ఇతర ప్రాంతాల్లో కూడా అక్రమ కేసులు బనాయిస్తూ దాడులు చేస్తున్నారు. పేదల ఆదివాసి గిరిజనుల పై నమోదు చేయబడిన కేసులను వెంటనే ఆపాలని ఆశయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోడు సాగుదారుల పైన దౌర్జన్యం ఆపకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. అక్కు పత్రాలు పొందినటువంటి భూములను ట్రాక్టర్లతోటి దున్నుకునే అవకాశం ఇవ్వాలని అదేవిధంగా కావాలి. ప్రాంతం పై ఆధారపడి జీవిస్తున్నటువంటి అనేకమంది పేదలు, వెదురు బొంగులు తెచ్చుకోవడానికి మేధరి వృత్తిదారులకు అడుగు, అడుగున అడ్డంకులు కల్పించకుండా చూడాలని కోరారు. అదేవిధంగా బ్యాంకు రుణాలు, హక్కు పత్రాలు, పోడు సాగుతాదార్ల పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని ఆశయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా సిపిఎం




పార్టీ మండల కార్యదర్శి కనికారపు అశోక్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా పోడు వ్యవసాయం చేసుకున్నటువంటి ఆదివాసి ఇతర పేదలకు రక్షణ కల్పించాలని, అట్టి భూములను పేదలకే అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 29 30 తేదీలలో బెల్లంపల్లిలో జరిగే సిపిఎం పార్టీ కార్యకర్తల శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మంచిర్యాల జిల్లాలోని వేలాది మంది సిపిఎం శిక్షణ తరగతులకు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుకటికారు బుచ్చయ్య, గుడ్ల రాజన్న, ఎస్ కె అబ్దుల్లా, అంబటి లక్ష్మణ్, మగ్గిడి జయ, దుర్గం లక్ష్మి, పోతు విజయ శంకర్ ఆత్రం రాజు, తదితరులు పాల్గొన్నారు...

# స్పాజ్ పాయింట్ల పై విచారణ జరపాలని పలు విద్యార్థి సంఘాలు "డిమాండ్"





జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 21 జూన్ కరీంనగర్ జిల్లాలోని ఓ మండల విద్యాశాఖ అధికారికి ఇద్దరు భార్యలు ఉన్నట్లు ఉపాధ్యాయ సబ్బంద వర్గాలలో, విద్యార్థి సంఘాలలో, మేధావి వర్గాలలో ప్రస్తుతం హాట్ టాపిక్ గా చర్చనీయాంశంగా మారింది.ఆ మండలాల ఇన్ ఛార్జీ విద్యాశాఖ అధికారిజిల్లా విద్యాశాఖ జనార్ధన్ రావు కి, పలువురు ప్రజాప్రతినిధులకు, వారి భర్తలకు బానిసగా వ్యవహారం కొనసాగిస్తూ పైశాచిక ఆనందం పొందుతూ ఉంటాడు.ప్రస్తుతం ఆ మండల ఇన్ ఛార్జీ విద్యాశాఖ అధికారి ఎవరు అనేది విద్యాశాఖ లో "హాట్ టాపిక్" గా మారుతోంది. ఆ ఇన్ ఛార్జీ మండల విద్యాశాఖ అధికారి కి ఉన్న ఇద్దరు భార్యలలో ఒకరు ప్రభుత్వ "టీచర్" (ఉపాధ్యాయురాలు) కాగా మరో భార్య "నర్సు" తో సహజీవనం (రాసలీలలు) కొనసాగుతున్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఇటీవల జరిగిన ప్రధానోపాధ్యాయుల బదిలీలలో"స్పౌజ్ పాయింట్లు" ఇరువురు ఉపయోగించుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.దీంతో ఉన్నత స్థాయి విద్యా శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి విచారణ జరిపితే మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయని పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థి సంఘాలు, సామాజిక విశ్లేషకులు భావిస్తున్నారు.ఆ ఇన్ ఛార్జీ మండల విద్యాశాఖ అధికారి ఉపాధ్యాయులపట్ల తప్పుడు రిపోర్టులు (నివేదికలు) డీఈవో జనార్ధన్ రావు కు సమర్పిస్తూ ఉండడం గమనార్హం."నర్సు" తో సహజీవనం (రాసలీలలు) చేస్తున్న విషయం పైవిచ్చలవిడిగా చర్చలు కరీంనగర్ జిల్లా కేంద్రంలోనే కాకుండా ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా గుసగుసలు నెలకొన్నాయి.డీఈవో జనార్ధన్ రావు కు బానిసగా వ్యవహారం కొనసాగిస్తూ.. విద్యాశాఖ కి మచ్చ తెచ్చే విధంగా వ్యవహరించడం గమనార్హం.ఏ రోటి కాడి పాట, ఆ రోటి కాడనే పాట పాడుతూ ఉండడం లో తనకు తానే సాటి. దీనిపై ఇద్దరు భామల ముద్దుల మండల విద్యాశాఖ అధికారి పై ఏం చర్యలు ఉంటాయోనని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థి సంఘాలు, మేధావి వర్గాలు, సామాజిక విశ్లేషకులు, మనో విజ్ఞాన శాస్త్ర నిపుణులు వేచి చూస్తున్నారు.స్పాజ్ పాయింట్లు ఇరువురు ఉపయోగించుకున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ప్రాంతీయ విద్యాశాఖ సంచాలకులు (ఆర్.జె.డి)చే లోతుగా సమగ్ర దజరిపితే అసలు విషయం బయటకు వస్తుందని కరీంనగర్ జిల్లా కేంద్రంలో గల ఉపా ధ్యా యులు,ఉపాధ్యాయ సంఘం నాయకులలో, విద్యార్థి సంఘాలలో గుసగుసలు వినిపిస్తున్నాయి.

# మాచర్ల ఎస్కేబిఆర్ కాలేజీ గ్రౌండ్ లో జరిగిన 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవం

## పాల్గొన్న పలువురు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు






జనసముద్రంన్యూస్, జూన్ 21, పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్. పట్టణంలో 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని స్థానిక ఎస్ కే బి ఆర్ గ్రౌండ్ లో మాచర్ల పట్టణ అధ్యక్షుడు ఓర్సు క్రాంతి కుమార్ అధ్యక్షతన, కూని శెట్టి వెంకటేశ్వర్లు సమన్వయంతో జరపడం జరిగింది . ఈ కార్యక్రమానికి ఆర్ఎస్ఎస్ జిల్లా బౌద్ధిక ప్రముఖులు కనకంటి కోటేశ్వరావు యోగ టీచర్ గా వ్యవహరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జరిశెట్టి బ్రహ్మయ్య , విశిష్ట అతిథులుగా మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షుడు కొమెర దుర్గారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి బండ్ల శ్రీనివాసరావు, టిడిపి సీనియర్ నాయకులు గర్నె శీను హాజరవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాచర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమెర దుర్గారావు గారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ కృషి వల్ల యోగాకు ప్రపంచ ప్రాధాన్యత దక్కిందన్నారు. జూన్ 21న ప్రపంచవ్యాప్తంగా యోగ దినోత్సవం కోట్లాదిమంది ప్రజలు జరుపుకోవడం హర్షనీయం అని అన్నారు. మన పూర్వీకులు ఎన్నో విలువైన ఆరోగ్య సూత్రాలను యోగా ద్వారా రేపటి తరాలకు ఉంచారని, ప్రతిరోజు యోగ చేయటం ద్వారా ఆయుష్ ను పెంచుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ కార్యదర్శి ఏచూరి సురేష్ బాబు, యువ మోర్చా పట్టణ అధ్యక్షుడు మారం వంశీ, 22వ వార్డు టిడిపి నాయకులు, జనసేన నాయకులు బత్తుల నరసింహారావు, దయాకర్ , దినేష్ తదితర బిజెపి, టిడిపి, జనసేన నాయకులు,కార్యకర్తలు, ఆర్ఎస్ఎస్ సభ్యులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు యోగాతో ఆలోచన శక్తి పెంపొందిస్తుంది

## రైల్వే కోడూర్ టిడిపి ఇంచార్జ్

## ఇంచార్జ ముక్కా రూపానంద రెడ్డి ధర్మపత్ని వరలక్ష్మి

రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ జూన్ 21 ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లె మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం యోగ దినోత్సవం సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు టీ.వీ. రమణయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రైల్వే కోడూరు టిడిపి ఇంచార్జ్ రూపానంద రెడ్డి సతీమణి వరలక్ష్మివారు పాల్గొన్నారుఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ప్రతినిత్యం యోగా చేస్తే విద్యార్థులు ఆలోచనాశక్తి పెంపొందిస్తుందని అన్నారు విద్యార్థి యోగ అలవాటు చేసుకుంటే ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని ఆమె అన్నారు ప్రతినిత్యం పాఠశాలలో 30 నిమిషాలు యోగ కార్యక్రమం నిర్వహించాలని ఆమె అన్నారు అనంతరం ఓబులవారిపల్లె మండల టిడిపి ఇంచార్జ్ వాసు దేవ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల ఉన్న విద్యార్థులు వరలక్ష్మి మేడం చెప్పినట్లు విద్యార్థులకు సాయంత్రం యోగ తప్పనిసరిగా నేర్పించాలని అన్నారుఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ రెడ్డయ్య ఐ.సీ.డి.సీ సూపర్వైజర్ అనసూయ యోగ కార్యకర్త సుబ్బరాయుడు బిజెపి జిల్లా అధికార ప్రతినిధి నాయకులు గోవర్ధన రెడ్డి ఉపాధ్యాయులు నరసింహారెడ్డి రవికుమార్ , శ్రీహరి మల్లికార్జున, శీను కంప్యూటర్ మేడం దివ్య రాధిక హార్ట్ సుబ్బరత్న ఎం ఐ ఎస్ శంకరయ్య పిఈ టి వెంకటస్వామితదితరులు .పాల్గొన్నారు



## అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసిన దళిత నాయకులు

రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ జూన్ 21ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి క్రాస్ రోడ్డు వద్ద వెలసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఈరోజు పత్రికా విలేకరులు ఆయనకు ముందుగా పాలాభిషేకం చేసి అనంతరం ఆయనకు పూలమాలలు వేసి అనంతరం వారు మాట్లాడుతూరాష్ట్రంలో ఇటీవల కాలంలో అంబేద్కర్ విగ్రహాలు వాటి శిలాఫలకాలను కొందరు గుర్తు తెలియని వ్యక్తులు విధ్వంస కారులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ శిలాఫలకాలు ధ్వంసం చేయడం అవివేకమని ప్రపంచ జ్ఞాని ఇలాంటి మహోన్నత వ్యక్తిని అవమానించడం కోనసీమ జిల్లాలు అంబేద్కర్ విగ్రహాల నో అవమానించడం ఎంతవరకు సమంజసమని జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు డాక్టర్ బి.ఎల్.రమణ విమర్శించారు ప్రపంచ దేశాలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మరించుకుంటూ ఉంటే మన భారత దేశంలో కొంతమంది తెలివి లేనివారు అవమానించడం మంచిది కాదని విమర్శించారు ఈ కార్యక్రమంలో సీనియర్ విలేకరులు చిన్నయ్య హరి శ్రీహరి చంద్రశేఖర్ రాజేష్ జనార్ధన్ రమేష్ వెంకటేష్ సీనియర్జర్నలిస్టు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## అసెంబ్లీలో మాచర్ల ఎమ్మెల్యే గా జూలకంటి ప్రమాణ స్వీకారం సందర్భంగా కేక్ కట్ చేసిన నాయకులు, కార్యకర్తలు

జనసముద్రంన్యూస్, జూన్ 21, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల టౌన్. మాచర్ల నియోజకవర్గ శాసన సభ్యులుగా జూలకంటి బ్రహ్మానందరెడ్డి అసెంబ్లీలో శుక్రవారం ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా పట్టణంలోని వెంకటేశ్వర థియేటర్ సెంటర్ లో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కేక్ కటింగ్ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు, మాజీ కౌన్సిలర్ మంజుల వెంకటేశ్వర్లు, మాచర్ల పట్టణ బిజెపి అధ్యక్షులు ఓర్సు క్రాంతి కుమార్ ,మాచర్ల పట్టణ ప్రధాన కార్యదర్శి బండ్ల శ్రీనివాసరావు మరియు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొనడం జరిగింది.



## యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం : ప్రిన్సిపాల్ సిస్టర్ అమల కుమారి

జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి జీలుగుమిల్లి జులై నెల 21 యోగా సాధన ద్వారా విద్యార్థులు చక్కని శారీరక, ఆరోగ్యంతోపాటు మానసిక ఆరోగ్యాన్ని కూడా పొందవచ్చునని మండలం దర్భగూడెం పీటర్ అండ్ పాల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ అమల కుమారి పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ... యోగా అతి పురాతనమైనదే గానీ అమూల్యమైంది. అతి ప్రాచీనమైనదే గానీ నిత్యనూతనమైంది. పద్ధతేదైనా మనిషిని సంపూర్ణ ఆరోగ్యవంతుడిగా చేయడమే యోగా లక్ష్యం విద్యార్థులు చిన్నతనం నిండే యోగ అలవాటు చేసుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులతో యోగాసనాలు చేశారు. ఈ కార్యక్రమంలో పి.ఈ. టి మాస్టర్ కే. చంటి, జలా ఏసురత్నం, వెంకన్న మాస్టర్, రామకృష్ణ మంగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు..



జనసముద్రంన్యూస్:బిక్కవోలు, జూన్:21 తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం పందలపాక గ్రామంలో శ్రీ పడాల పెద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నందు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులచే వ్యాయామదర్శకులు లయన్ ద్వారంపూడి యువ రాజారెడ్డి ఆధ్వర్యంలో సామూహిక యోగ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిర్ల శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో పాఠశాల వ్యాయామ దర్శకులు ద్వారంపూడి యువరాజా రెడ్డి విద్యార్థులకు యోగ ఆవశ్యకత విశిష్టతను వివరిస్తూ ప్రార్ధనతో ప్రారంభించి ప్రాణాయామాలు, యోగాసనాలు,వాటి వివరణతో చేయించడం జరిగింది. 600 మంది విద్యార్థులతో సామూహిక యోగాసనాలు చూపర్లను ఆకర్షించాయి కూర్చుని నిలబడి బోర్లా పడుకుని వివిధ భంగిమలలో ఆసనాలను యువ రాజారెడ్డి చేసి విద్యార్థులతో ఉపాధ్యాయుల పర్యవేక్షణలో చేయించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో యోగ ఆవశ్యకత ఎంతైనా ఉందని ప్రతి ఒక్కరూ యోగాను దయనందిన కార్యక్రమాలలో ఒకటిగా చేసుకుని నిత్యం పాటించాలని తెలియజేశారు విద్యార్థులకు సామూహిక కార్యక్రమాన్ని నిర్వహించిన వ్యాయామ దర్శకులు యువరాజారెడ్డిని ప్రత్యేకంగాఅభినందించారు కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కోనాల సత్తిరాజు ఉపాధ్యాయ ప్రతినిధి కర్రీ వీర్రెడ్డి ఉపాధ్యా యులు జై కృష్ణారెడ్డి, సూరిబాబు, వెంకటరమణ, ఆంజనేయ కుమార్, ఉపాధ్యా యులు విద్యార్థినీ విద్యార్థులు గ్రామ ఆశా వర్కర్లు పాల్గొన్నారు..



## ప్రోటోకాల్ మరిచిన మండల స్థాయి అధికారులు

జనసముద్రం ప్రతినిధి, పెద్దకడుబూరు : మండల పరిధిలోని పలు పాఠశాలలో విద్యార్థులకు విద్యకానుక కిట్లు పంపిణీ కార్యక్రమంలో ఏమాత్రం ప్రోటోకాల్ పాటించకుండా మండలంలోని స్థానిక ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచులను కార్యక్రమానికి ఆహ్వానించకుండా మండల స్థాయి అధికారులు ప్రవర్తిస్తున్నారని, అలాగే ఈ కార్యక్రమంలో ఏమాత్రం ప్రోటోకాల్ లేని వ్యక్తులతో పంపిణి చేయిస్తున్నారని పెద్దకడుబూరు మండల అధ్యక్షురాలు బాపురం శ్రీవిద్య మండిపడ్డారు. ప్రోటోకాల్ పాటించకుండా వ్యవహారించిన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. ఇకనైనా ప్రభుత్వ కార్యక్రమలలో మండల ప్రజాప్రతినిధులను ఆహ్వానించేవిదంగా అది కారులకు ఆదేశాలు ఇవ్వాలని జిల్లా స్థాయి అధికారులను కోరారు.

# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం ఐసిడిఎస్ చిట్వేల్ ప్రాజెక్టులో ఘనంగా అంతర్జాతీయ యోగా సంబరాలు

చిట్వేలి జనసముద్రం జూన్ 21 అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం పదవ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఐసిడిఎస్ చిట్వేల్ ప్రాజెక్టులోనీ అన్ని అంగన్వాడీ కేంద్రాలలో ఘనంగా నిర్వహించారు. చిట్వేల్ మండలం స్థానిక కేకే వడ్డేపల్లి కాలనీలో జరిగిన యోగా సంబరాల్లో ఐసిడిఎస్ చిట్వేల్ ప్రాజెక్టు సిడిపిఓ రాజేశ్వరి పాల్గొని తమ ప్రీస్కూల్ పిల్లలతో కలిసి యోగాసనాలు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ "స్వయం మరియు సమాజం కోసం యోగ" అనే నినాదంతో 2024 పదవ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రపంచానికి భారతదేశం అందించిన కానుకగా ఈ యోగడే అని కొనియాడారు . 2014 ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో ప్రధాని ప్రవేశపెట్టిన యోగ డే తీర్మానానికి 177 దేశాలు మద్దతు పలకడం నాటి నుంచి నేటి వరకు ఒక ఆరోగ్యకరమైన సమాజ దిశగా ఇలాంటి రోజులు నిర్వహించుకోవడం శుభ పరిణామం అన్నారు. జూన్ 21 దేశ భౌగోళిక పరంగా ఉత్తరార్థగోళంలో పొడవైన రోజు కావడం మరియు అత్యంత పగటి సమయం ఉన్న రోజుగా గుర్తింపు పొందడమే యోగా దినోత్సవం గా ఈ రోజున నిర్ణయించారనడానికి ప్రధాన కారణం అన్నారు. ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది యోగ సంబరాలను దేశం నలుమూలల నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ప్రతి వ్యక్తి ఆస్తులు,అంతస్తులు ఉన్న,లేకున్నా జీవితాంతం ఆరోగ్యంగా బ్రతకాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఎందుకంటే మారుతున్న జీవన విధానంలో రకరకాల జీవనశైలి, ఆహారపు అలవాట్లు మనిషిని తీవ్ర ఒత్తిడికి గురిచేస్తుందన్నారు. ఈ ఒత్తిడిని దూరం చేసి శారీరకంగా,మానసికంగా దృఢంగా మార్చే ఔషధమే యోగా అని స్పష్టం చేశారు. పిల్లలకి చిన్నప్పటినుండే మంచి అలవాట్లు నేర్పే , భావిభారత పౌరులను తయారుచేసే కర్మాగారాలైన



అంగన్వాడీ లలో ఇలాంటి కార్యక్రమాలు చేయడం ద్వారా చిన్నప్పటి నుండే పిల్లలు శారీరకంగా దృఢంగా తయారవుతారని తెలిపారు. మానవ సంపూర్ణ ఆరోగ్యానికి యోగ తప్పనిసరి అన్నారు.ఈ కార్యక్రమంలో నాగవరంలో గ్రేడ్ వన్ సూపర్వైజర్ వసుంధరమ్మ, మార్గోపల్లి గ్రామంలో గ్రేడ్ 2 సూపర్వైజర్ సురేఖ రాణి పాల్గొన్నారు. అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు ఆధ్వర్యంలోమండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించిన యోగా సంబరాలలో తల్లిదండ్రులు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.నమస్కారములతో, వసుంధరమ్మ, గ్రేడ్ వన్ సూపర్వైజర్ ,చిట్వేల్.

# జ్యోతుల నెహ్రూ అనే నేను




గోకవరం జన సముద్రం న్యూస్ జూన్ 21 జగ్గంపేట శాసనసభ్యులుగా నాలుగోసారి జ్యోతుల నెహ్రూ ప్రమాణ స్వీకారం చేశారు. తమ అభిమాన నాయకుడు ప్రమాణ స్వీకారోత్సవం చూసి ఆయన అభిమానులు ఎంతో సంతోషంతో పులకించిపోయారు. జ్యోతుల నెహ్రూ అనే పదం కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూశారు.ఈ ప్రమాణ స్వీకారోత్సవ సమయంలో టీవీలలో వివిధ సోషల్ మీడియాలో జగ్గంపేట నియోజకవర్గ ప్రజలతోపాటు ఇతరత్రా జిల్లాల్లో ఆయన అభిమానులు అత్యధిక సంఖ్యలో వీక్షించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ప్రమాణస్వీకారం తర్వాత అంతే ఆసక్తిగా సీనియర్ నాయకులు జ్యోతుల నెహ్రూ ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని ఎంతో ఆసక్తిగా తిలకించారు. తనకంటూ సొంతంగా క్యాడర్ ను సంపాదించుకున్ననెహ్రూ రాజకీయాలలో తనకంటూ ప్రత్యేక స్థానం సాధించుకోగలిగారు . మొట్ట మొదటి సరిగా1994లో ఎమ్మెల్యేగా 1999 రెండోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించిన ఆయన జగ్గంపేట నియోజకవర్గంనకు శాశ్వతంగా మేలు చేసే ఇరిగేషన్ ప్రాజెక్టులు తీసుకువచ్చి అపర భగీరథుడిగా పేరొందిన సంగతి అందరికీ తెలిసిందే. అంతే సమాంతరంగా విద్య ఉపాధిని నియోజవర్గానికి తీసుకురాగలిగారు. సమర్థుడైన నాయకుడికి అధికారం అందిస్తే ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడతారో నెహ్రూ చేసి చూపించారు.2014లో ఎమ్మెల్యేగా నెగ్గినప్పటికీ పూర్తి అధికారం చేతికి రాకపోవడం నియోజవర్గ ప్రజలకు పూర్తి అభివృద్ధి ఫలాలు అందలేదని చెప్పాలి. అయినప్పటికీ సుమారు



1800 కోట్ల రూపాయలు నిధులను నియోజకవర్గనకు తీసుకువచ్చి నెహ్రూతన సమర్థతను నిరూపించుకోగలిగారు. మొన్న జరిగిన 2024 సార్వత్రిక ఎన్నికలలో కనీ విని ఎరుగని రీతిలో భారీ మెజారిటీతో విజయం సాధించిన జ్యోతుల నెహ్రూను నియోజవర్గ ప్రజలు తమ ఆశాజ్యోతి గా భావిస్తున్నారు.పూర్తిగా గ్రామీణ వాతావరణంతో కూడిన జగ్గంపేట నియోజకవర్గంలో 52 వేలకు పైగా మెజార్టీ సాధించడమంటే ఆషామాషీ కాదని చెప్పకనే చెప్పవచ్చు. శుక్రవారం నాడు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో జ్యోతుల వెంకట అప్పారావు నెహ్రూ అనే నేను అని ఆయన ప్రమాణం చేస్తున్న సమయంలో నియోజవర్గ ప్రజల గుండెల్లో సంతోషాలతో కూడిన భావోద్వేగాలు వెల్లువిరిసినాయి. నెహ్రూకు మంత్రి పదవి వస్తుందని నియోజవర్గం అంతా ఎంతో ఆశగా ఎదురు చూసినప్పటికీ, మంత్రి పదవి కంటే ప్రధానంగా నియోజవర్గ అభివృద్ధి ముఖ్యమని నెహ్రూ చెప్పిన మాటలు ఆయన ఆలోచనకు నిలువుటద్దం పట్టాయి. విద్య,వైద్యం, ఉపాధి( పరిశ్రమలు ), ఇరిగేషన్ ప్రాజెక్టులకు సహాయ సహకారాలు నియోజవర్గానికి అందించాలని ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబును ఇటీవల నెహ్రూ కోరడం నియోజవర్గానికి శుభ పరిణామమని అందరూ భావిస్తున్నారు.

# అతిసార కేసుల వ్యాప్తి(స్టాప్ డయేరియా క్యాంపెయిన్)

# నియంత్రణపై జూలై 1నుంచి రెండు నెలల పాటు విస్తృత అవగాహన కార్యక్రమాలు

### అతిసార కేసులు వ్యాప్తి చెందకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలి...

### జిల్లా కలెక్టర్ వె. ప్రసన్నవెంకటేష్.

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జూన్.21 ఏలూరు, జూన్, 21...డయేరియా నియంత్రణపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు జూలై 1వ తేదీ నుండి ఆగస్టు 31వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ తెలిపారు. రాష్ట్ర సచివాలయం నుంచి శుక్రవారం అతిసార కేసుల వ్యాప్తి(స్టాప్ డయేరియా క్యాంపెయిన్) నియంత్రణ ప్రధాన అంశంగా జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ప్రసన్నవెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో జూలై 1వ తేదీ నుంచి ఆగస్టు 31 వరకు స్టాప్ డయేరియా క్యాంపెయిన్ విస్తృతంగా చేపట్టేందుకు జిల్లాస్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఎక్కడా అతిసార కేసులు వ్యాప్తి చెందకుండా ముందస్తుగానే పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం వైద్య ఆరోగ్యశాఖ, ఆర్ డబ్ల్యూఎస్, పంచాయితీరాజ్ తదితర సంబంధిత శాఖల సమగ్ర కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. అతిసార కేసుల వ్యాప్తి అరికట్టేందుకు కమ్యూనికేషన్ స్ట్రాటజీ, పర్యవేక్షణ మెకానిజం, పటిష్టంగా అమలు చేయాలన్నారు. గతంలో అతిసార కేసులు నమోదైన ప్రాంతాలపై ప్రధాన దృష్టి సారించాలన్నారు. నీటి నమూన పరీక్షలను ముమ్మరం చేయాలన్నారు. ప్రజలను అప్రమత్తంగా వుంచేందుకు అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలన్నారు. కాచిన నీరు త్రాగేలా సూచనలు చేయాలన్నారు. స్కూల్స్, వసతి గృహాల్లో వాటర్ ట్యాంకులను శుభ్రపరచి పరిశుభ్రమైన వాతావరణం ఉండేందుకు చర్యలు



తీసుకోవాలన్నారు. తొలుత రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, మాట్లాడుతూ అతిసార వ్యాప్తి నియంత్రణకు పటిష్టమైన కార్యాచరణ క్షేత్రస్థాయిలో అమలు చేయాలన్నారు. వర్షాకాలం ప్రారంభమైనందున ఎక్కడా నీరు కలుషితం కాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. జూలై 1వ తేదీ నుంచి ఆగష్టు 31వ తేదీ వరకు స్టాప్ డయేరియా క్యాంపెయిన్ నిర్వహణకు పటిష్టమైన కార్యాచరణ రూపొందించు కోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితోపాటు ఈ సమావేశంలో పాల్గొన్న ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు యం.టి కృష్ణబాబు, అనిల్ కుమార్ సింఘాల్, ముఖ్య కార్యదర్శులు శశిభూషణ్ కుమార్, జి. జయలక్ష్మి, పలు సూచనలు, మార్గదర్శకాలను అందజేశారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. యస్. శర్మిష్ట, డిసిహెచ్ఎస్ పాల్ సతీష్ కుమార్, ఆర్ డబ్ల్యూఎస్ఇ సత్యనారాయణ, నగరపాలక సంస్థ కమీషనర్ యస్. వెంకటకృష్ణ, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. నాగేశ్వరరావు, డియల్ పివో చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# పిల్లలను బడిలో చేర్పించుటలో వెల్ఫేర్ అసిస్టెంట్ల ది ప్రధానపాత్ర.

### సమావేశం లో మాట్లాడుతున్న ఎంపిడివో విలియమ్స్.

### ఎంపిడివో విలియమ్స్.

జన సముద్రం న్యూస్,జూన్ 21 పుల్లల చెరువు.నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా బడి బయట పిల్లలను బడిలో చేర్పించుటలో వెల్ఫేర్,ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు ప్రధానపాత్ర పోషించాలని ఎంపీడీవో పి.జె.విలియమ్స్ అన్నారు.మండలకేంద్రమైన పుల్లల చెరువు లోని ఎంపిడివో కార్యాలయంలో నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా వెల్ఫేర్,ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు,సీఆర్పీ లతో శుక్రవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిడివో విలియమ్స్ మాట్లాడుతూ,వెల్ఫేర్ అసిస్టెంట్లు గ్రామాలలో బడిబయట పిల్లలను గుర్తించి,వారిని సీఆర్పీల సహకారంతో బడిలో చేర్చాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొందని,అందరి సమన్వయంతో నేనుబడికి పోతా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ఎంఈవో శామ్యూల్ జాన్ మాట్లాడుతూ, 6 సంవత్సరాలనుండి 14 సంవత్సరాలపిల్లల ను తప్పని సరిగా బడిలో చేర్చాలన్నారు. వెల్ఫేర్,ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు గ్రామాలలో ర్యాలీలు జరిపి,గ్రామస్థులతో,పిల్లల తల్లిదండ్రులతో సమావేశాలు జరిపి పిల్లలు బడికి వెళ్లడంపై కలిగే ఉపయోగాలు గురించి అవగాహన కల్పించాలన్నారు.వెల్ఫేర్ అసిస్టెంట్లు గ్రామాల్లో బడి కి పోనీ,బడిమానేసిన పిల్లలను గుర్తించి,సీఆర్పీలతో సమన్వయం చేసుకొని పిల్లలను బడులలో చేర్పించాలన్నారు. ప్రతి పాఠశాలలో ఎంతమంది పిల్లలు ఏ పాఠశాలలో చేరతారో సీఆర్పీలు డేటా పెట్టాలన్నారు.బడులలో చేరాల్సిన పిల్లలు తాము చేరదలచిన పాఠశాల,హాస్టల్ లకు నమోదు చేస్తే ఆ వివరాలను జిల్లా కలెక్టర్ కు పంపడం జరుగుతుందని,కలెక్టర్ ఆదేశాల మేరకు పిల్లలను వారు కోరుకున్న పాఠశాల లో చేర్పించడం జరుగుతుందన్నారు.ఐసిడిఎస్,ఐకెపి సిబ్బంది తో కలిసి పనిచేయాలన్నారు.ఈ ప్రాంతం వెనుకబడిన ప్రాంతమని ఇక్కడ తల్లిదండ్రులు తమ పిల్లల చేత పనులు చేయించేందుకు మొగ్గు చూపుతారని,అలాంటి తల్లిదండ్రులకు పిల్లల చదువు పట్ల అవగాహన కల్పించాలన్నారు.అందరి సమన్వయంతో బడి బయట పిల్లలందరిని బడులలో చేర్చి నేను బడికిపోతా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా నేను బడికిపోతా





గోడపత్రికను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంఈవో2 ఇందిరాప్రసాద్,ఐకెపి ఏపీఎం వెంకటయ్య,ఐసిడిఎస్ సూపర్ వైజర్ శివలక్షి పాల్గొన్నారు.



# క్లస్టర్ ఇంచార్జ్ కన్నబాబుకు ఘనంగా సన్మానం

గోకవరం జనసముద్రం న్యూస్ జూన్ 21గోకవరం టీడీపీ క్లస్టర్ 1 ఇంచార్జ్ కన్నబాబు ను ఘనంగా సన్మానించిన టిడిపి నాయకులు. గురువారం నాడు కృష్ణుని పాలెం గ్రామంలో ఆయన స్వగృహం నందు టిడిపి నాయకులు ఆయన అభిమానులు భారీగా చేరుకొని కన్నబాబును ఘనంగా సన్మానించడం జరిగింది. భారీ గజమాలతో, పూల బొకేలు అందించి, సాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి నాయకులు ఆయన అభిమానులు మాట్లాడుతూ క్లస్టర్ 1 ఇన్చార్జిగా బాధ్యతలను భుజాన వేసుకొని, అందర్నీ సమయపరుస్తూ టిడిపి విజయంలో దిగ్విజయంగా తన యొక్క పాత్రను ముందుకు తీసుకెళ్లగలిగారని వారు ఆయనను కొనియాడారు . అదేవిధంగా శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ తో కార్యకర్తలను నిత్యం అనుసంధానం చేస్తూ పార్టీ యొక్క విధివిధానాల్లో ముఖ్య పాత్ర పోషించి, కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు వచ్చే విధంగా అందర్నీ కలుపుకుపోవడం కన్నబాబు యొక్క గొప్పతనమని వారు తెలిపారు. రాబోవు కాలంలో జ్యోతుల నెహ్రూ సారధ్యంలో కన్నబాబు మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మరియు ఆయన అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది.




# ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా..

# అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్. జూన్ 21.ఏలూరు, జూన్, 21... శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకొనేందుకు యోగా ఉపయోగపడుతుందనే సదుద్దేశ్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుచున్నది. ఇందులో బాగంగా వట్లూరు టిటిడిసిలో ప్రాంగణంలో శుక్రవారం 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జిల్లా ఆయూష్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ ములు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి డిఆర్ డిఎ పిడి డా. ఆర్. విజయరాజు, సర్వశిక్షా అభియాన్ ఎపిసి బి. సోమశేఖర్, డిపివో తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్, ప్రభుత్వ హెూమియో డిస్పెన్సరీ సీనియర్ మెడికల్ ఆఫీసరు పివిఎస్ఎన్ చౌదరి, సెయింట్ థెరిస్సా కాలేజి విద్యార్థులు, డిఆర్ డిఎ ట్రైనీ విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.ఈ వేడుకల్లో భాగంగా యోగా గురువు వేముల ధర్మారావు నేతృత్వంలో యాగాసనాల అభ్యాసన ప్రక్రియ జరిగింది. యోగాసనాల ద్వారా శారీరక, మానసిక, ఆధ్యాత్మిక విషయాల్లో మనిషి ఎలా శుద్ధి అవుతుందనే విషయాలను ఈ యోగా శిక్షణ ద్వారా అందరికి తెలియజేయడం జరిగింది. కార్యక్రమానికి ముందు జిల్లా అధికారులతో, విద్యార్థినీ విద్యార్థులతో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ ర్యాలీ నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# యువ శాసనసభ్యులు ఆరవ

# . శ్రీధర్ ప్రమాణ స్వీకారం సందర్భంగా అన్నదానం

రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ జూన్ 21ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం ముక్కావారిపల్లె గ్రామస్తులు ముక్కారూపానంద రెడ్డి ఫౌండేషన్ ట్రస్ట్, అధినేత మరియు రైల్వే కోడూరు నియోజకవర్గం టి డిపి ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి గారి ఆధ్వర్యంలో రైల్వే కోడూరు నియోజకవర్గం ఎన్డీఏ కూటమి జనసేన శాసనసభ్యులుగా అఖండ మెజారిటీతో గెలుపొంది అరవ. శ్రీధర్ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భంగా వారి అభిమానులు ఆంధ్రప్రదేశ్ ఎన్డీఏ కూటమి విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాణ్యం లోకేష్ బాబు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు వృద్ధులకు దివ్యాంగులకు బాల బాలికలకు ప్రత్యేకమైన అన్నదానం జరిపించారు రైల్వే కోడూరు నియోజకవర్గం యువ శాసనసభ్యులు ఎన్నో ఉన్నత రాజకీయ పదవులు వారికి వరించాలని జీవితకాలమంతయు వారు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని జీవనజ్యోతి ఆనంద నిలయము నందు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరు పేరుపేరునా ప్రత్యేకంగా తెలిపారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శనివారం 22,జూన్,2024

# ఆర్మీ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు



యాదాద్రి భువనగిరి జిల్లా
జూన్.21,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్:-
మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా సైనిక శిక్షణ కళాశాలలోని ఎన్ఎస్ఎస్,ఎన్సిసి హెల్త్ విభాగాల ఆధ్వర్యంలో 10వ అంతర్జాతీయ యోగాదినోత్సవంఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బీబీనగర్ ఆయుష్ డిపార్ట్మెంట్,ఎస్ఎల్ఎన్ఎస్ నాచురోపతి ఆసుపత్రి అనుసంధానంతో నిర్వహించినట్లు కళాశాల ప్రతినిధులు తెలిపారు.

# వైబ్రా కంపెనీ కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలపై బిజెపి ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి పత్రం



యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ 21
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్:
వైబ్రా ఆటోమేట్ లిమిటెడ్ బీబీనగర్ ఆటోమొబైల్ ఇండస్ట్రీలో 147 మంది కార్మికులకి రావలసిన బకాయిలు పన్నెండు కోట్ల తొమ్మిది లక్షల ఒక వెయ్యి నాలుగు వందల నాలుగు(12,0901404/-) రూపాయలు బకాయిలు రావాల్సి ఉన్నాయి. 12 సంవత్సరాల కింద ఈ కంపెనీ మూతబడిన ఇప్పటివరకు ఒక రూపాయి కూడా కార్మికులకు చెల్లించలేదు. ఈ పరిశ్రమకు చెందిన 12 ఎకరాల 30 గుంటల భూమి లో 6 ఎకరాల 29 గుంటలు ఇతరులకు అమ్మి వేయడం జరిగింది. అయినప్పటికీ కూడా కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలు చెల్లించనందున సంస్థ పేరున మిగిలి ఉన్న 6 ఎకరాల 1 గుంటల భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని కార్మికులకు చెల్లించవలసిన బకాయిలను చెల్లించాలని శుక్రవారం రోజున బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్,ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా,వైబ్రా యూనియన్ ప్రధాన కార్యదర్శి బద్దం బిక్షపతి,ఉపాధ్యక్షులు మాటూరు బిక్షపతి,కార్యవర్గ సభ్యులు ఎస్.కృష్ణ మరియు తదితరులు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జండగేని కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది.

# జయశంకర్ సార్ త్యాగాలను భవిష్యత్ తరాలకు తెలియచేయాలి

## తాటికొండ సీతయ్య బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు



తుంగతుర్తి ప్రతినిధి జూన్ 21 జనసముద్రం న్యూస్ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో స్థానిక పార్టీ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకొని స్వరాష్ట్ర సాధన న కోసం ఆవిరళ కృషి చేసిన సిద్దాంతకర్త అమరాజీవి జయశంకర్ సార్ అని అన్నారు తుంగతుర్తి మండల కేంద్రం లోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం లో జయశంకర్ సార్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించిన వారిలో....ఎం పి పి గుండాగానికవిత రాములు గౌడ్ వైస్ ఎంపీపీ శ్రీశైలం నాయకులు గోపగాని శ్రీనివాస్. తడకమళ్ల రవి కుమార్..సంతోష్..సాయి తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్ట్ రైల్వే పాసుల పునరుద్ధరణకు కృషి చేయాలి:

## ఎంపీ శ్రీకృష్ణదేవరాయలకు వినతి



జనసముద్రంన్యూస్, గుంటూరు , జూన్ 21
కరోన సమయంలో రద్దయిన జర్నలిస్టు రైల్వే పాస్ ల రాయితీ పునరుద్ధరణకు కృషి చేయాలని ఏపీడబ్ల్యూజే ఉమ్మడి రాష్ట్ర మాజీ కార్యదర్శి, సీనియర్ జర్నలిస్ట్ నిమ్మ రాజు చలపతిరావు విజ్ఞప్తి చేశారు. నరసరావుపేట పార్లమెంట్ సభ్యునిగా రెండవసారి అత్యధిక మెజార్టీతో గెలుపొందిన లావు కృష్ణదేవరాయలను నిమ్మ రాజు చలపతిరావు, సీనియర్ జర్నలిస్ట్ ఏకే మోహన్ రావు లు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా చలపతిరావు మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడు లో హైదరాబాద్ వెళ్లే ఎక్స్ప్రెస్ రైళ్లు నిలుపుదలకు కృషి చేయాలని ఆ ప్రాంత జర్నలిస్టులు కోరుతున్నారని విజ్ఞప్తి చేశారు. గత ఎనిమిదేళ్ల క్రితం ఒక ఎక్స్ప్రెస్ రైలుకు పెదకూరపాడు లో స్టాపింగ్ ఇచ్చారు. అయితే టికెట్ ముద్రణ లేక పోవటంతో కౌంటర్లో చేతితో రాసి టిక్కెట్టు ఇచ్చేవారు. గుంటూరు నుండి సత్తెనపల్లికి, పెదకూరపాడుకు చార్జీ 9 రూపాయలు ఉండటంతో సత్తెనపల్లికి టికెట్ ఇస్తుండటంతో ప్రయాణికులు తగ్గుముఖం పట్టారనే నెపంతో అప్పట్లో స్టాపింగ్ ఎత్తివేసారని చలపతిరావు గుర్తు చేశారు.

# మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి. వసంతారావు నాయక్ ఆధ్వర్యంలో నేను బడికి పోతా శిక్షణ కార్యక్రమం



జనసముద్రంన్యూస్,దొనకొండ ప్రతినిధి
స్థానిక మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో శుక్రవారం నేను బడికి పోతా అనే శిక్షణ కార్యక్రమాన్ని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల పరిషత్ అభ్యర్థి అధికారి వి వసంతరావు నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి బడి మధ్యలో పాఠశాల మానేసిన విద్యార్థులను 2024-25 విద్యా సంవత్సరం గాను 6 నుంచి 14 సంవత్సరాల లోపు పిల్లలను అవగాహన కల్పించేందుకు వర్క్ షాపు ఏర్పాటు చేయడం జరిగినది అని ఆయన తెలిపారు. ప్రతి ఒక్క శాఖల అధికారులు బడివీడు పిల్లలను పాఠశాలలను చేర్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి ఎం సాంబశివరావు డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు వ్యవసాయ అధికారి లక్ష్మీనారాయణ ఏపీ ఎం వెంకటేశ్వర్లు ఏపీవో దేవయ్య వెటర్నరీ డాక్టర్ నాయక్ ఐసిడిఎస్ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# చౌడపూర్ మండలంలో ఏరువాక పౌర్ణమి ఉత్సవాలు

## భారతీయ సంస్కృతికి జీవన విధానానికి మూలస్తంభం వ్యవసాయం



చౌడాపూర్ మండల ప్రతినిధి
జూన్ 21/జనసముద్రం న్యూస్ :
మండల కేంద్రంతో పాటు మండల,పరిధిలోనీ వితలాపూర్ గ్రామంలో శుక్రవారం ఏరువాక పౌర్ణమి సంబరాలు అంగ రంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఏరువాక పౌర్ణమి సందర్భంగా శ్రీ ఆంజనేయస్వామి ఆలయం చుట్టూ రైతులు,ట్రాక్టర్లు, ద్విచక్రవాహనలు,ఆటోలు,బులోరోలు,గుడి చుట్టూ తిప్పుతూ ప్రదక్షిణలు చేశారు.


భారతీయ సంస్కృతికి జీవన విధానానికి మూలస్తంభం లాంటిది వ్యవసాయం దానికి తొలి పనిముట్టు నాగలి ముఖ్యవనరు వర్షం ఆ వర్షం కురిసే కాలం మొదలయ్యేప్పుడు రైతులు కృతజ్ఞతతో జరిపే పండుగ 'కృషిపూర్ణిమ' దీనికే హలపూర్ణిమ, ఏరువాక పున్నమి అనే పేర్లున్నాయి. 'ఏరు' అంటే నాగలి అని, 'ఏరువాక' అంటే దుక్కి ప్రారంభం అనీ అర్థాలున్నాయి. వ్యవసాయానికి కావలసిన వర్షాన్ని కురిపిస్తాడని భావించే ఇంద్రుణ్ని పూజించడం. నాగలిని పూజించి వ్యవసాయ పనులు మొదలు పెట్టడం జ్యేష్ఠ పూర్ణిమ పర్వదిన ముఖ్యాంశాలు. రైతులు ఈ పండుగ జరపడానికిగల కారణాన్ని పరిశీలిస్తే-నాగలిసారించిపనులు ప్రారంభించడానికి మంచి నక్షత్రం జ్యేష్ఠ అని జ్యోతిష్యశాస్త్రం చెబుతోంది. ఆ నక్షత్రంతో చంద్రుడు కూడి ఉండే రోజు జ్యేష్ఠపూర్ణిమ చంద్రుడు ఓషధులకు అధిపతి. ఓషధులు(మంచు,ఎరువు,సూక్ష్మధాతువులు) పుష్కలంగా ఉంటేనే వ్యవసాయం అధిక ఫల సాయాన్నిస్తుంది. పైకారణాలన్నింటివల్లజ్యేష్ఠపూర్ణి మనాడు ఈ పర్వదినాన్ని జరుపుతారు.

**ఏరువాక పౌర్ణమి ప్రత్యేకత..**

వ్యవసాయానికి ఆలంబన అయిన పశు సంపద,భూమి, పనిముట్లకు ప్రాధాన్యమిచ్చి పూజించడం ఈ పూర్ణిమ ప్రత్యేకత నాగలిని శు భ్రపరచి, పసుపు,కుంకుమలతో అలంకరించి పూజిస్తారు. దానితోపాటు పశువులను అలంకరించి వాటితో వ్యవసాయ భూమికీ పూజచేస్తారు. పశువుల కొట్టాలు,కళ్ళాలు మొదలైనవాటినీ శుభ్రంచేసి అలంకరిస్తారు. ఆపైన పొంగలిని (కొన్ని ప్రాంతాల్లో పులగం) వండి వర్షానికి అధిదేవత అయిన ఇంద్రుణ్ని పూజించి నివేదన చేస్తారు. ఆ తరవాత ఆ పదార్థాలను ఆవులకు,ఎడ్లకు తినిపిస్తారు. నాగలిని పూజించి,పశువులను,బళ్లను మేళతాళాలతో ఊరేగించి భూమిలో తొలి వ్యవసాయ పని ప్రారంభిస్తారు.

# "యోగా" తో ఆయుష్ ప్రమాణం పెరుగుదల

## యోగా ను ఒక క్రీడగా గుర్తించి స్పోర్ట్స్ కోట వర్తింపు






జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి:
21 జూన్
హుజురాబాద్ నియోజకవర్గం లోని జమ్మికుంట ఆవాస ప్రాంతంలో గల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల కళాశాలలో యోగా దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి.
టీఎస్.డబ్ల్యూ. ఆర్.ఎస్. కళాశాల ప్రిన్సిపల్ బత్తుల కుమారస్వామి అధ్యక్షతన ఈ యోగా దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.
నేటి యువత బిజీ లైఫ్ లో ఆరోగ్యాన్ని పట్టించుకోక, తీరిక లేకుండా జీవనం సాగిస్తున్నారు.
దీంతో ప్రతి ఒక్కరు ఏదో ఒక అనారోగ్యం బారిన పడి పడుతున్నారు.
అయితే సర్వరోగాలకు ఒకే మందు అన్న చందంగా యోగాను ప్రతి ఒక్కరూ ఆరోగ్య ప్రదాయినిగా గుర్తించి యోగా వైపు అడుగులు వేయాలని విద్యార్థినీ, విద్యార్థులకు సూచించారు.
యోగా చేసే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతూ ఉంది. ఇప్పుడిప్పుడే జిల్లా కేంద్రంలో యోగా శిక్షణా కేంద్రాలు సైతం వెలుస్తున్నాయి. పిల్లలు, పెద్దలు, మహిళలు, వృద్ధులు ఇలా అన్ని వయసుల వారు యోగా చేయడానికి ముందుకు వస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా మన యోగా కు గుర్తింపు వచ్చింది. ఇటీవలి కాలంలో యోగాను ఒక క్రీడగా గుర్తించి స్పోర్ట్స్ కోట గా కూడా వర్తింప చేస్తున్నారని సూచించారు. ఈ యోగా దినోత్సవ కార్యక్రమంలో బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అపోలో విద్యాసంస్థల్లో ఘనంగా జరిగిన యోగా దినోత్సవం





జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, ఈ.మనోహర్ ,జూన్ 21,
ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండల కొయ్యలగూడెం గ్రామంలో అపోలో విద్యాసంస్థల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు .అపోలో విద్యాసంస్థల చైర్పర్సన్ శ్రీమతి ఆర్ శ్రీవిద్య ముఖ్య అతిథిగా పాల్గొని తమ విద్యాసంస్థల్లో ప్రతిరోజు యోగా క్లాసులు నిర్వహిస్తు న్నామన్నారు.
నేటి యువతరానికి తప్పనిసరిగా మేధస్సు జ్ఞాపకశక్తి పెంపొందించడానికి మానసిక ఒత్తిడిని తగ్గించడానికి యోగ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ యోగ పై అవగాహన కల్పించుకుని ప్రతిరోజు యోగ చేసి నట్లయితేఆరోగ్యకరమైనజీవితాన్నిపొందవచ్చన్నారు . అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా గురు శ్రీనివాస్ ఆధ్వర్యంలో వివిధ రకాల వ్యాయామాలు, ఆసనాలు, ప్రాణాయామం ,ధ్యానం మొదలైన వాటిపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులచే చేయించారు. యోగా దినోత్సవం సందర్భంగా అపోలో విద్యాసంస్థల తరఫున శ్రీనివాసును ఘనంగా సత్కరించారు . ఈ కార్యక్రమంలో అనిపెద్ది రాధాకృష్ణ యోగ ప్రతిజ్ఞను చేయించారు.
ఈ అవగాహన సదస్సులో విద్యార్థులు, తల్లిదండ్రులు ,ఉపాధ్యాయులు పాల్గొన్నారని అకడమిక్ ఇన్చార్జ్ ఆచంట రవి , బి ఝాన్సి తెలిపారు.

# ఘనంగా నియోజకవర్గ యూనియన్ అధ్యక్షులు శ్రీరామమూర్తి కుమారుడు సుజన్ జన్మదిన వేడుకలు

- రిపోర్టర్ రాంబాబుకు ఆర్థిక సాయం
- హాజరైన జిల్లా మరియు నియోజకవర్గ జర్నలిస్ట్ నేతలు





జనసముద్రంన్యూస్, జూన్ 21, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల టౌన్.
మాచర్ల నియోజకవర్గం ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు కొత్తమాసు శ్రీరామమ్మూర్తి కుమారుడు సృజన్ జన్మదిన వేడుకలు అధ్యక్షులు
శ్రీరామమూర్తి కార్యాలయంలో జిల్లా మరియు నియోజకవర్గ నేతలు మరియు కమిటీ నియోజకవర్గ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా
జర్నలిస్టుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు...
ఈ కార్యక్రమానికి జిల్లా నేతలు డి వి ఆర్ కె భువనేశ్వర్, విద్యాధరణి మురళి, పఠాన్ జాన్ ఖాన్, మాగులూరి రాంబాబు, బాల బోయిన పాపారావు, మరియు నియోజకవర్గ జర్నలిస్టులు హాజరయ్యారు.
మొదటిగా నేతల సమక్షంలో తన కుమారుని శ్రీరామమ్మూర్తి దంపతులు మరియు కుటుంబ సభ్యులుకేక్కటింగ్చేయించిసృజన్నుఆశీర్వదించారు.
తదుపరి జిల్లా నేతలు కేక్ తినిపించి సృజన్ ను దీవించారు.
ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే జిల్లా పల్నాడ జిల్లా మరియు నియోజకవర్గ నేతలు మాట్లాడుతూ, తండ్రికి తగ్గ తనయుని వలె రానున్న రోజుల్లో ఉన్నత శిఖరాల అధిరోహించాలని, ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని మరింత ముందుకు కొనసాగాలని అన్నారు..
ఈ సందర్భంగా శ్రీరామమూర్తి తన కుమారుని జన్మదిన సందర్భంగా రిపోర్టర్ రాంబాబుకు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న తరుణంలో బియ్యం మరియు ఆరు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులను పదివేల రూపాయల రుసుమును అందజేశారు.
అంత మాత్రమే కాకుండా రానున్న రోజుల్లో ఏపీయూడబ్ల్యూజే యూనియన్ ద్వారా మనకు తప్పక సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు..
తన కుమారుడి జన్మదిన సందర్భంగా ఇటువంటి సత్కార్యానికి శ్రీకారం చుట్టడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు..
ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న జర్నలిస్టులు ఎవరైనా ఉంటే వారి దృష్టికి వచ్చినప్పుడు ఎంక్వయిరీ చేసి అన్ని విధాలుగా యూనియన్ ద్వారా సహకారం అందిస్తామని అన్నారు..
అనంతరం యూనియన్ పెద్దలు కుమారుడు పుట్టినరోజులు పురస్కరించుకొని మంచి పని చేసినందుకు ఆయనను అభినందించారు.
పల్నాడు జిల్లాలో పుట్టినరోజు సందర్భంగా ఎంతోమంది నిరుపయోగ ఖర్చులు చేస్తారని,
కానీ ఇలా చేయడం ఇతరులకు మార్గదర్శకంగా ఉందని అన్నారు.
ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా నేతలు మరియు నియోజకవర్గ కమిటీ మరియు మాచర్ల నియోజకవర్గం పరిధిలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ను సన్మానించిన నరవ దంపతుల అనుచరులు



జనసముద్రం ప్రతినిధి, పెద్దకడబూరు : పెద్దకడబూరు మండలం ఏపీ మోడల్ స్కూల్ నందు 93.50% ఉత్తీర్ణత సాధించడానికి కృషిచేసిన ప్రిన్సిపల్ రంగన్నకు మరియు స్టాఫ్ కు ప్రత్యేక శుభాభినందనలు నరవ దంపతుల అనుచరులు బొగ్గుల తిక్కన్న , ఎం .రామన్న, జి. దినకర్ ఏ .జంభన్న తెలియజేశారు.

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రైతు సంఘం అధికార ప్రతినిధి ఎన్. రమాకాంత్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం ఏపీ మోడల్ స్కూల్ కి వెళ్లి ప్రిన్సిపాల్ రంగన్న ను పూలమాల శాలూతోను షీల్డ్ తోను ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా బొగ్గుల తిక్కన ఎం. రామన్న, జి. దినకర్, ఏ .జంభన్న మాట్లాడుతూ మోడల్ స్కూల్ నందు 10వ తరగతి చదువుతున్న బడుగు బలహీన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రత్యేక తరగతులు నిర్వహించి మార్చి నెలలో జరిగిన ఎస్ఎస్సి ఎగ్జామినేషన్లో 93.50% ఉత్తీర్ణత సాధించడానికి కృషి చేయడం చాలా అభినందనీయమని వారు తెలిపారు.

మంత్రాలయం నియోజకవర్గం ఏ స్కూల్లో కూడా ఇలాంటి ఫలితాలు సాధించలేదని పెద్దకడబూరు మోడల్ స్కూల్ ఇంత పెద్ద మొత్తం శాతంలో ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమని అందుకు ఉపాధ్యాయులు చొరువే ప్రధాన కారణమని ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రుల తరపున మరి మా తరుపున ఉపాధ్యాయులకు మనస్ఫూర్తిగా , కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. అలాగే

ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు యొక్క భవిష్యత్తుల దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు సైతం విద్యార్థులకు పుస్తకాలతో పాటు నోట్ బుక్స్ సైతం పంపిణీ చేయుటకు చర్యలు చేపట్టన సందర్భంగా ఆయనకు సైతం ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

పెద్దకడబూరు మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను అందిపుచ్చుకొని ఉన్నత చదువులు చదివి,మంచి ఉద్యోగాలతో పాటు మంచి రాజకీయ పదవులు కూడా చేపట్టాలని పుట్టిన ఊరికి మండలానికిమంచి పేరు తేవాలని ఈ సందర్భంగా కోరుతున్నామన్నారు. తరగతి నాలుగు గోడల మధ్యనే నవభారత నిర్మాతలను తయారు చేస్తున్న ఉపాధ్యాయులకు లెక్చర్లు కృషి ఎంతో గొప్పదని అలాంటి ఖ్యాతి ఉపాధ్యాయులకే దక్కుతుందన్నారు.

# మండల కేంద్రంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన పోలీసులు. నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు సీజ్...



జూన్ 21 (జన సముద్రం న్యూస్ చింతపల్లి) నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలను నడుపుతున్న వారిని గుర్తించేందుకు పోలీసులు శుక్రవారం సాయంకాలం మండల కేంద్రంలో హైదరాబాదు నాగార్జున సాగర్ రహదారిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నెంబర్ ప్లేట్లు లేని 11 మోటార్ సైకిల్ లను సీజ్ చేసి మోటర్ బైక్ యజమానులకు స్థానిక పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ ఇచ్చి నెంబర్ ప్లేట్ ను బిగింప చేయించారు. అదేవిధంగా ప్రతి వాహన దారుని యొక్క వాహనాలకు ముందు వెనక సరైన రీతిలో నెంబర్ పెట్టు కనపడే విధంగా బిగించుకోవాల్సిందిగా సూచించారు. లేని పక్షంలో వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందని ఎస్ ఐ బి యాదయ్య పేర్కొన్నారు.

# మదపటి ఏనుగులునైనా.. మట్టి కల్పించగలిగే వ్యక్తి.. "ముక్కా రూపనంద రెడ్డి

**- రైల్వే కోడూరు నియోజకవర్గంలోని రాజకీయ "దశ దిశ" మార్చగలిగిన, ఏకైక వ్యక్తి ముక్కారూపానంద రెడ్డి**
**- వైసీపీకి.. కంచుకోట లాంటి రైల్వే కోడూరు ని...!!**
**ప్రేమ, అనురాగముతో, ఆప్యాయతతో, ఎన్డీఏ కూటమి నాయకులని ఒక తాటి మీదికి తీసుకొచ్చిన ఏకైక వ్యక్తి ఈ ముక్కా రూపానంద రెడ్డి..!**










అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూన్ 21 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం లోని తెలుగుదేశం ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి... వైసీపీ పార్టీలో ఎంతో డబ్బులు ఖర్చు పెట్టినా కూడా విలువ ఇవ్వకుండా చూడడం జరిగిందని, ఇతను పైకి వస్తే మనకు ఇబ్బంది జరుగుతుందేమో అని... వైసిపి పార్టీలో సరైన మర్యాద ఇవ్వకపోవడం ఒక ఎత్తు అయితే, మరి కొంతమంది అతన్ని చిన్న చూపుగా చూడడం మరో ఎత్తు..!! అందుకనే విలువ లేని చోట ఉండడం "ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అని సామెత లాంటిది"... అదే మనకంటూ ఒక బలాన్ని ఏర్పరచుకుంటే ప్రజలకు ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ ద్వారా ప్రజలకు సేవ చేయాలని తన మనసులో కలిగి రోజు రోజుకి వైసీపీ పార్టీ నుండి దూరంగా రావడం జరిగినది, ఆ తరువాత ముక్కా రూపానంద రెడ్డి నియోజకవర్గంలో ఎన్నో సేవలు చేయడం జరిగినది, అంతేకాక అతను తెలుగుదేశంలోకి వస్తున్నాడని తెలిసి కొంతమంది వ్యక్తులు అతను వ్యాపారాలు సలాబాలు కోసం ఈ పార్టీలోకి వస్తున్నాడు.. అని అన్న వాళ్లు కూడా లేకపోలేదు, వైయస్సార్సీపీలో మరి కొంతమంది అయితే అతనికి 250 ఓట్లు కూడా లేవు అతను ఈ పార్టీలో ఉంటే ఎంత...? పోతే ఎంత..? అనే ధోరణిలో కూడా అన్న వాళ్ళు లేకపోలేదు..!!

పార్టీలో తిన్నింటి వాసాలు లెక్కబెట్టడంలో మొదటి స్థానంవైఎస్ఆర్సిపి పార్టీది.అని ముక్కారూపానంద రెడ్డి కుటుంబ సభ్యులతో చెప్పుకోవడం జరిగినది.. అప్పుడు ముక్కారూపానంద రెడ్డి సతీమణి అన్నపూర్ణాదేవి వరలక్ష్మీ వారు రాజకీయ ప్రారంభం మొదలు పెట్టడం జరిగినది.. అదేవిధంగా ముక్కా సాయివికాస్ రెడ్డి రైల్వే కోడూరు నియోజకవర్గంలో పంచాయతీల వారీగా అన్ని పార్టీ వాళ్ళను కలుపుకుంటూ రాజకీయాన్ని ఐకమత్యం దారిలో తీసుకెళ్లడంలో ముందు వరుసలో ఉన్నాడు అని చెప్పడంలో అసియుక్త కాదని చెప్పవచ్చు... అదేవిధంగా ముక్క రూపానంద రెడ్డి రైల్వే కోడూరు కి టిడిపి ఇన్చార్జిగా తీసుకోవడం ఇతని మీద తెలుగుదేశం పార్టీలోనే పొంతనలేని అభియోగాలు సృష్టించడం.. ఆ తరువాత రైల్వేకోడూరికే ఎన్డీఏ కూటమితరఫునజనసేనకు సీటు కేటాయించడం... ఆ జనసేన సీటు కూడా వైఎస్ఆర్సిపి కోవర్టుకి ఎమ్మెల్యే టికెట్ ఇప్పించడం, అటువంటి టికెట్లు కూడా ముక్కారూపానంద రెడ్డి సమర్థవంతంగా ఎదుర్కొని వైసిపి కోవర్ట్ ను తొలగించి ముక్కారూపానంద రెడ్డి ఫ్యామిలీకి నమ్మినబంటు తన ఇంట్లో ఒకడైనటువంటి ఆరవ శ్రీధర్ కి జనసేన టికెట్ తెప్పించుకోవడం ఆ తరువాత వైసీపీలో ముసలం మొదలవడం జరిగినది..

ఇంత ఒడిదుడుకుల్లో తట్టుకోగలిగిన సమర్థవం తుడు ముక్కారూపానంద రెడ్డి..

అంతేకాక నియోజకవర్గంలోని తెలుగుదేశం లీడర్లని,నాయకుల్ని, జనసేన లీడర్లని, నాయకుల్ని, బిజెపి లీడర్లని, నాయకులని, అన్ని పార్టీల కార్యకర్తలను, కుల, మత భేద విచక్షణ లేకుండా.. రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజలను కలుపుకొని పోతూ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మరియు అన్నపూర్ణాదేవి వరలక్ష్మి వారు.. కోడలు ఝాన్సీ లక్ష్మీబాయి శిరీష రెడ్డి... మరియు రిషిక రెడ్డి... డేర్ అండ్ డైనమిక్ తెలుగుదేశం యువ నాయకుడు ముక్క సాయి వికాస్ రెడ్డి... మండుటెండలో 47 డిగ్రీలు ఎండను కూడా లెక్కచేయకుండా వైఎస్ఆర్సిపి పార్టీ పైన" త్రిశూల యుద్ధం లా" నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కనివిని ఎరగని రీతిలో ప్రచారాన్ని కొనసాగించడం జరిగినది... ఈ ప్రచారాలకు ప్రజలు బ్రహ్మరథం పట్టడం జరిగినది, ఇంత స్పందన రావడానికి ముఖ్యమైన కారకులో ఎన్డీఏ కూటమి నాయకులు మరియు వైఎస్ఆర్సిపి పార్టీలో ముక్కారూపానంద రెడ్డి అభిమానులు, అందరూ కలిసికట్టుగా కష్టపడిన దానివల్ల ఈ రోజున రైల్వేకోడూరులో జనసేన పార్టీ జెండా ఎగరవేయడం జరిగినది....

విశ్లేషకులు కూడా ఎలక్షన్ కు ముందే ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం సునామీలా ఉప్పొంగుతున్నది గెలుపు అనే ఎమ్మెల్యే నియోజకవర్గంలొ రైల్వే కోడూరు నియోజకవర్గం కూడా ఒకటి అని చెప్పుకొచ్చిన అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ జన సముద్రం న్యూస్ రిపోర్టర్ ముప్పాల శంకర్ రాజు ఎన్నో తూర్లు పేపర్లో న్యూస్ రాయడం జరిగినది. ఈ రోజున అదే తధ్యం.. చెప్పినట్టే జరిగింది, అంతేకాక విశ్లేషకులు సీనియర్ రాజకీయ నాయకులు మొదటనుంచి అహంకారానికి, ఆప్యాయతకు మధ్య జరుగుతున్న మన ఆంధ్ర రాష్ట్ర రాజకీయం అంటూ చెప్పుకొస్తూ.... గెలిచేది మాత్రం ఆప్యాయతే అని ముందే పసి కట్టడం జరిగినది ఏది ఏమైనా రైల్వే కోడూరు రాజకీయాన్ని మధపట్టి ఏనుగులునైనా మట్టి గలిపే నాయకుడు చేతిలో రాజకీయం పెట్టినందుకు రైల్వే కోడూరు ప్రజలు, ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను...

# ఆంధ్రాషిర్డీ సాయినాధుని ఆలయం లో ఘనంగా యోగదినోత్సవ వేడుకలు



జనసముద్రం న్యూస్,బిక్కవోలు,జూన్:21 తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో యోగ దినోత్సవం సందర్భంగా యోగా గురువు కొవ్వూరి వీర్రాఘవరెడ్డి (ఉల్లి పాయ రాఘవ )సీనియర్ యోగ మండా సత్యనారాయణ రెడ్డి కీ యోగ దినోత్సవం సందర్బంగా బాబా వారి ఆలయం లో యోగ సభ్యులు వారుకీ శాలువా మరియు పూలమాల తో చిరు సత్కారం చేసారు.

ఈ సందర్భంగా యోగ గురువు మాట్లాడుతు సాయిబాబా వారి ఆలయం లో ప్రతీ రోజు ఉదయం 5గంటలకు యోగ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని యోగ అనేది ప్రతీ ఒక్కరు ఆరోగ్యం నికీ చాలా మంచిది అని ప్రతీ ఒక్క రు యోగ చెయ్యాలి అప్పుడు మనసు ప్రశాంతం గా ఉంటుంది అని యోగ గురువు కొవ్వూరి వీరఘవారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమం లో ఆంధ్రా షిర్డీ సాయి మందిర్ చైర్మన్ సబ్బేళ్ళ పురుషోత్తమరెడ్డి, పడాల వెంకటరెడ్డి (మిటాయి వెంకన్న బాబు )సబ్బేళ్ల గంగరాజు రిటైర్ ప్రిన్సిపాల్(జి.బి.ర్), మండా వెంకటరెడ్డి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ

తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు ఏక కాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. వ్యవసాయాన్ని పండగ చేయడమే కాంగ్రెస్ విధానమని వ్యాఖ్యానించారు. శుక్రవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమావేశమైన కేబినెట్.. కీలక నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్రంలో బ్యాంకుల నుంచి రైతులు తీసుకున్న పంట రుణాలను మాఫీ చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది.

మంత్రివర్గ సమావేశం ముగిసిన అనంతరం సీఎం రేవంత్ మీడియాతో మాట్లాడారు. 2022 మే 6న వరంగల్లో తమ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్లో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన గ్యారంటీని అమలు చేయడానికి మంత్రివర్గం సమావేశం నిర్వహించామన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు రూ. 2 లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేయాలని కేబినెట్ నిర్ణయించింది.

ఆగస్టు 15 నాటికి రుణమాఫీ పూర్తి చేస్తామని గతంలో సీఎం రేవంత్రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. ఇచ్చిన మాట ప్రకారం సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని, సోనియా మాట ఇస్తే శిలాశాసనమేనన్నారు రేవంత్. అదే తరహాలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని రాహుల్ హామీ ఇచ్చారని, అందుకే మంత్రివర్గం రుణమాఫీ నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 9 వరకు ఉన్న రుణాలన్నీ ఏక కాలంలో మాఫీ చేస్తామని రేవంత్ స్పష్టం చేశారు. ఇందుకోసం రూ.31 వేల కోట్లు అవసరమని అంచనా వేసినట్లు చెప్పారు. రుణమాఫీతో 47 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా రైతుభరోసా అమలుపై మంత్రివర్గం ఉపసంఘం వేశామని తెలిపారు.

జులై 15 లోపు మంత్రివర్గం ఉపసంఘం ప్రభుత్వానికి నివేదిక ఇస్తుందని, దాని ఆధారంగా రైతుభరోసా విధివిధానాలు ఖరారు చేస్తామని సీఎం తెలిపారు. ప్రభుత్వ పాలనాపరమైన నిర్ణయాలను ప్రకటించేందుకు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు నియమించినట్లు వెల్లడించారు. ఆ ఇరువురు ఇచ్చే సమాచారమే అధికారికమని, దీంతో రాజకీయాలకు సంబంధం లేదని తెలిపారు.

విధివిధానాల, అర్హుల ఎంపిక తదితర అంశాలపై సమాలోచనలు చేసిన ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా అమలుచేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. త్వరలోనే రుణమాఫీపై జీవో ఇస్తామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

